మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 85 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -27- మార్చి- 2025

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

★ బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం

★ రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు.

★ కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

★ ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం

హైదరాబాద్, మార్చి 26: ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన మిగతా..2లో

ఎంఎంటీఎస్ రైలు అత్యాచారయత్నం, ఉప

ఎన్నికల అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి

▶▶ అత్యాచారయత్నం ఘటనపై వెంటనే స్పందించామన్న ముఖ్యమంత్రి

▶▶ బీఆర్ఎస్ హయాంలో దిశ ఘటన, వామనరావు దంపతుల హత్య జరిగిందని గుర్తు చేసిన సీఎం

▶▶ ఉప ఎన్నికలు రాబోవని తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఎంఎంటీఎస్ రైలులో జరిగిన అత్యాచారయత్నం ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ఈ ఘటనను చూపిస్తూ బీఆర్ఎస్ తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో దిశ ఘటన జరిగిందని, వామనరావు దంపతులను నడిరోడ్డుపై నరికి చంపారని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ అత్యాచారం కేసులో బీఆర్ఎస్ నాయకుడి కుమారుడు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదని

హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను..

నేను తెలుగు బిడ్డను

● తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క

● తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క

● అక్బరుద్దీన్ ఒవైసీని ఉద్దేశించి మంత్రి సీతక్క వ్యాఖ్యలు

హైదరాబాద్ :"నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను.

గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చునని స్పష్టం చేసిన అశ్వినీ వైష్ణవ్

కేంద్రం నైతికతను ప్రశ్నించే హక్కు లేదన్న కేంద్ర మంత్రి

రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినా కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడి

మళ్లీ మండుతున్న భానుడు- 108 మండలాల్లో వడగాలులు

ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇటీవల కొంత మేర తగ్గిన ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగనున్నాయని పేర్కొన్న వాతావరణశాఖ

రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

సిస్కోకు లోకేశ్ ఓఎస్‌డీ

చైతన్య ఘాటు లేఖ

సిస్కో చేపట్టే ప్రాజెక్ట్ వ్యవహారంలో ఇప్పాల రవీంద్రరెడ్డిని పక్కన పెట్టాలి

తాము పంపిన ఈమెయిల్‌కు వెంటనే సమాధానం ఇవ్వాలి:

ఐదేళ్లపాటు ఇష్టానుసారం చెలరేగిపోయిన ఇప్పాల రవీంద్రరెడ్డి పేరు చెబితేనే తెలుగుదేశం కార్యకర్తల రక్తం మరిగిపోతుంది.

రాష్ట్రంలో డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్ టెక్నాలజీని నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత చంద్రబాబు ఇంటి పరసరాల్లోకి కూడా రాలేని వ్యక్తి ఏకంగా ఇంట్లోకి వెళ్లడంతోపాటు మంత్రి లోకేశ్?కు షేక్‌హ్యాండ్ ఇచ్చి ఓ ఒప్పంద



అమరావతి : అసలేం జరుగుతోంది సార్, సగటు తెలుగుదేశం కార్యకర్త ప్రభుత్వ పెద్దలకు సంధిస్తున్న ప్రశ్నాస్త్రం ఇది. వైఎస్సార్సీపీ శ్రేణులతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం పెట్టుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగంగానే నాయకులకు దిశానిర్దేశం చేస్తుంటే, కొందరు వైఎస్సార్సీపీ శ్రేణులు మాత్రం అందరి కళ్లుగప్పి మిగతా..2లో

తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు

మార్చి 31 వరకే అవకాశం

● ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల

● ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

● ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి

అమరావతి: ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు. కాగా, ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు. మిగతా..2లో

'అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది'

- కూనంనేని వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశం

- సమావేశంలో తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యల ప్రస్తావన

అమరావతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు ప్రస్తావనకు వచ్చాయి.

అన్ని జిల్లాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలి

- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల సమావేశం

▶▶ జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు వివరించిన కలెక్టర్లు

▶▶ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలని ఆదేశం

▶▶ రాష్ట్రంలోని అన్ని జిల్లాలూ అభివృద్ధితో పరుగులు పెట్టాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

▶▶ పర్యటకాభివృద్ధిపై దృష్టి: రాష్ట్రంలో ప్రతి జిల్లాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని దీనికి కలెక్టర్ల సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు

▶▶ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల్ని సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు

▶▶ పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం

అమరావతి : రాష్ట్రంలోని అన్ని జిల్లాలూ అభివృద్ధితో పరుగులు పెట్టాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కలెక్టర్ల సదస్సులో రెండో రోజు జోన్ల వారీగా జిల్లాల యాక్షన్ ప్లాన్?పై కలెక్టర్లు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆయా జిల్లాల్లోని సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరిగేలా చూడాలన్న సీఎం పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నించాలని సూచించారు కొత్త జిల్లాల్లో జిల్లా స్థాయి అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు కల్పించాలని ఆదేశించారు. పర్యటకాభివృద్ధిపై దృష్టి: రాష్ట్రంలో ప్రతి జిల్లాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని దీనికి కలెక్టర్ల సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. జిల్లాల్లోని వనరులను వినియోగించుకుంటూ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసే దిశగా చొరవ చూపాలని కోరారు. పర్యాటకానికి పెద్దపీట వేయాలని ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం 5000 హోటల్ గదులు అందుబాటులో ఉండాలని అన్నారు.

మన్యం ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్- 'డోలీ రహిత జిల్లాగా మార్చుతాం'

పారిశ్రామికంగా అభివృద్ధి: అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు సీఎం నిర్దేశించారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు.

గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

ఢిల్లి: కేంద్ర ప్రభుత్వం గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కీలక ప్రకటన చేసింది. ఈ అంశాలకు సంబంధించి రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వీటిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, దీనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తన నైతిక బాధ్యత నుంచి తప్పించుకుంటోందా అని మారన్ ప్రశ్నించారు. అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం నైతికతను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. ఈ అంశంపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం నైతిక, చట్టబద్ధ అధికారాన్ని ఇచ్చిందని స్పష్టం చేశారు. సమాఖ్య నిర్మాణాన్ని అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమకు అందిన ఫిర్యాదుల ఆధారంగా 1410 గేమింగ్ సైట్లను నిషేధించినట్లు ఆయన తెలిపారు.

తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం

ఏపీలో సూపర్ సిక్స్ హామీ నిలబెట్టుకుంటున్న కూటమి సర్కార్

2024 నవంబర్ 01న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. దీపం-2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దీపం-2 పథకం రూపొందించాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుంది. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

ప్రతి ఏడాది

ఏప్రిల్-జూలై (01) ఆగష్టు-నవంబర్ (01) డిసెంబర్-మార్చి (01) మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు

1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం 2) రేషన్ కార్డ్ 3) ఆధార్ కార్డు 4). ఆధార్ కార్డుతో రైస్ కార్డు అనుసంధానం అయి ఉండాలి

అన్ని జిల్లాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలి

- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం

పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి విశాఖకు కూరగాయలు పంపేలా ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాలో లక్ష మంది గిరిజనులు, 35,000 మంది చిన్నారులకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అలానే రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకునేలా సౌకర్యాలు పెంచాలని సీఎం స్పష్టం చేశారు. భూగర్భజలాలను పెంచేలా చర్యలు: రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం అన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. రుతుపవనాలు వచ్చేలోగా ఉపాధి హామీ పనులతో చెరువులు, రిజర్వాయర్లను నింపాలని, భూగర్భజలాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల్ని సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడలేను..

నేను తెలుగు బిడ్డను

నేను తెలుగు వ్యక్తిని" అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లిష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.

పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం

పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు. సభ్యులు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలిస్తామని ఆమె వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అయితే అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని సీతక్క అన్నారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా నవీకరిస్తున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరంగా మరో మండలంలో ఉంటున్నాయని, ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మనం ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని అన్నారు. అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

'అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది'

- కూనంనేని వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టూరిజంపై చేసిన వ్యాఖ్యలను కూనంనేని శాసనసభలో ప్రస్తావించారు. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదని ఉన్నదంతా టూరిజమేనని ఆనాడు చంద్రబాబు అనేవారంటూ గుర్తుచేశారు. అప్పుడు చెప్పిన మాటే నిజంమంటూ కూనంనేని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు. ఏ ఇజం లేదని తానంటే కమ్యునిస్టులు తనపై విరుచుకుపడ్డారని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణలో శాసనసభ్యుడు మాట్లాడుతూ ఖర్చు లేని ఇజం టూరిజమేనంటూ నేడు స్టేట్?మెంట్ ఇచ్చారని చెప్పారు. తాను చేసిన మాటలను తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 సంవత్సరాలు పట్టిందని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అంత సమయం లేదని త్వరగా ప్రాజెక్టులు తెచ్చి ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు ఉత్తరాంధ్ర వరకు పర్యాటకం అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని చెప్పారు. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం డెవలప్?మెంట్? ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అదేవిధంగా ఎకానమీ పెరిగి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజమని వెల్లడించారు. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని అందుకనుగుణంగా పనిచేస్తే ఇది పెద్ద ఉపాధి మార్గం అవుతుందని చంద్రబాబు వివరించారు. "ఏ ఇజం లేదని నేను నాడు అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు. ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతూ ఖర్చు లేని ఇజం టూరిజమేనని స్టేట్‌మెంట్ ఇచ్చారు. నా మాటలు, ఆలోచనలు అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది. ఇప్పుడంత సమయం లేదని త్వరగా ప్రాజెక్టులు తెచ్చి ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలి. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయి. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలి."

చిన్న మదుపర్లకు ముప్పే

పెట్టుబడులు, ఆర్థిక విషయాల్లో మదుపర్లకు సలహాలు, సూచనలూ ఇస్తూ ఫిన్‌ఫ్లుయెన్సర్లుగా చెలామణి అవుతున్న వారిలో దాదాపు 98 శాతం మందికి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గుర్తింపే లేదు. ప్రపంచవ్యాప్త పెట్టుబడి నిపుణుల సంఘం సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ ఇలాంటి ఆర్థిక సలహాదారులపై నిర్వహించిన 'క్లిక్స్ అండ్ క్రెడిబిలిటీ' నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. హైదరాబాద్: పెట్టుబడులు, ఆర్థిక విషయాల్లో మదుపర్లకు సలహాలు, సూచనలూ ఇస్తూ ఫిన్‌ఫ్లుయెన్సర్లుగా చెలామణి అవుతున్న వారిలో దాదాపు 98 శాతం మందికి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గుర్తింపే లేదు. ప్రపంచవ్యాప్త పెట్టుబడి నిపుణుల సంఘం సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ ఇలాంటి ఆర్థిక సలహాదారులపై నిర్వహించిన 'క్లిక్స్ అండ్ క్రెడిబిలిటీ' నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 1,600 మంది పెట్టుబడిదారులు, 51 మంది ఫిన్‌ఫ్లుయెన్సర్లపై నిర్వహించిన సర్వే.. ఈ రంగంలోని అవకాశాలు, ప్రమాదాలను వెలుగులోకి తెచ్చింది. ఫిన్‌ఫ్లుయెన్సర్లలో 2% మందే సెబీ వద్ద గుర్తింపు పొందినా, 33% మంది బహిరంగంగా షేర్ల క్రయవిక్రయాలకు సంబంధించిన సిఫార్సులు ఇస్తున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గతంలో వామన్ రావు దంపతులను నరికిచంపారని.. అయితే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత సర్కార్ హయాంలో దిశ ఘటన జరిగిందన్నారు. 2020 దేశంలో మహిళలపై జరిగిన ఘటనపై నాలుగో స్థానంలో తెలంగాణ ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో బీఆర్ఎస్ నేతల కొడుకులు ఉన్నారని తెలిసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగకుండా దురుద్దేశ్యంతో ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వార్థం కోసం ప్రభుత్వం మీద.. అభివృద్ధి మీద యాసిడ్ దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలు మానుకోవాలని.. విజ్ఞతతో మాట్లాడాలని హితవుపలికారు. ప్రతిపక్షాలకు సామాజిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆదర్శంగా నిలపాలని చేస్తుంటే.. దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారన్నారు. ధరల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబంలో ఉండే పోటీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వారు కోరుకున్నట్లు ఎన్నికలు రావన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ వచ్చి కలిసినా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. పద్మారావు , కృష్ణమోహన్ రెడ్డి, యాదయ్య వచ్చి కలిశారని.. మంచిని మంచి అంటాము.. చెడును చెడు అంటామని తెలిపారు. తమను బద్నాం చేస్తే మంచిది కాదన్నారు. ముసుగు తొడుక్కుని వ్యవరించవద్దంటూ హితవుపలికారు. 'మేము వివక్ష చూపము.. ఉత్తత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేముపెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

సిస్కోకు లోకేశ్ ఓఎస్‌డీ చైతన్య ఘాటు లేఖ

మొదటి పేజి తరువాయి

వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. జరుగుతున్న నష్టంపై సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగితేనే ప్రభుత్వ పెద్దలు మేల్కొని దిద్దుబాటు చర్యలు చేపడతున్నారు. ఒక దాని వెనుక మరొకటిగా జరగుతున్న కూటమి ప్రభుత్వంలో వైఎస్సార్సీపీ శ్రేణుల ప్రభావంపై దిద్దుబాటు చర్యలు ఉంటున్నాయే తప్ప అసలు లోటుపాట్లు గుర్తించే వ్యవస్థ లేదనే విమర్శలను స్వపక్ష అభిమానులే ఎక్కుపెడుతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా తమ చుట్టూ కోటరీలా తయారైన అధికార వ్యవస్థను సరిచేసుకోకుంటే మరిన్ని తప్పిదాలు తప్పవని సూచిస్తున్నారు. ఇప్పాల రవీంద్రారెడ్డి ఈ పేరు వైఎస్సార్సీపీ శ్రేణుల కన్నా తెలుగుదేశం పార్టీ వాళ్లకే బాగా తెలుసు. ఎందుకంటే చంద్రబాబు, లోకేశ్? తోపాటు వారి కుటుంబ సభ్యులపైనా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ సోషల్ మీడియాలో రెచ్చిపోయాడు. కనీసం చదవడానికి వీల్లేనంత ఘోరంగా బూతుపురాణంతో విరుచుకుపడి జగన్ కళ్లల్లో పైశాచిక ఆనందం చూసేందుకు పరితపించిన వారిలో ఇప్పాల ముందువరుసలో ఉన్నాడు. ఐదేళ్లపాటు ఇష్టానుసారం చెలరేగిపోయిన ఇప్పాల రవీంద్రరెడ్డి పేరు చెబితేనే తెలుగుదేశం కార్యకర్తల రక్తం మరిగిపోతుంది. అతని పేరు ఉచ్చరించడానికి కూడా వారు ఇష్టపడరు. అలాంటి వ్యక్తి ఏకంగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ప్రత్యక్షమవ్వడం చూసి తెలుగుదేశం శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. చంద్రబాబు ఇంటి పరసరాల్లోకి కూడా రాలేని వ్యక్తి ఏకంగా ఇంట్లోకి వెళ్లడంతోపాటు మంత్రి లోకేశ్?కు షేక్‌హ్యాండ్ ఇచ్చి ఓ ఒప్పంద కార్యక్రమంలో పాలుపంచుకోవడంపై తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇప్పటి వరకు వైఎస్సార్సీపీ నేతలతో కలిసి తెలుగుదేశం నేతలు వేదికలు పంచుకుంటేనే సోషల్ మీడియాలో సున్నితంగా విమర్శలు చేసిన శ్రేణులు ఇప్పాల రవీంద్ర వ్యవహారాన్ని మాత్రం అంత ఈజీగా వదిలిపెట్టలేదు. ఘాటు విమర్శలతో సోషల్ మీడియాను వేడెక్కించారు. గతంలో చంద్రబాబు, లోకేశ్?, కుటుంబ సభ్యులపై పెట్టిన అసభ్యపోస్టులను జతచేస్తూ తెలుగుదేశం కార్యకర్తలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. రాష్ట్రంలో డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్ టెక్నాలజీని నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కోతో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో మంత్రి నారా లోకేశ్? సమక్షంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ఇప్పాల రవీంద్రరెడ్డి పాల్గొనడం తెలుగుదేశం శ్రేణులకు షాక్‌కు గురిచేసింది. సిస్కో టెరిటరీ అకౌంట్ మేనేజర్ హోదాలో ఇప్పాల రవీంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వంతో చేసుకునే ఒప్పందంకావడం పరిమిత సంఖ్యలోనే సభ్యులను అనుమతించండంతో ఎవరెవరు వచ్చారో కూడా అధికారులు పెద్దగా గమనించలేదు. ఈ ఒప్పందం వీడియో బయటకు రావడంతో గమనించిన తెలుగుదేశం శ్రేణులు ఒక్కసారిగా సోషల్‌మీడియాలో విరుచుకుపడ్డారు. ఈ విషయం కలెక్టర్ల సమావేశంలో ఉన్న లోకేశ్ వరకు చేరడంతో వెంటనే ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాంటి వ్యక్తిని లోపలకి ఎలా రానిచ్చారంటూ నిలదీశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తన పేషీకి ఆదేశాలు జారీ చేశారు. దీంతో లోకేశ్? ఓఎస్?డీ చైతన్య సిస్కోకు ఘాటుగా లేఖ రాశారు. చంద్రబాబు, లోకేశ్ సహా తెలుగుదేశం పార్టీపై ఇప్పాల రవీంద్రారెడ్డి పెట్టిన పోస్టులు గురించి లేఖలో ప్రస్తావించారు. ఏపీ ప్రభుత్వంతో సిస్కో చేపట్టే ప్రాజెక్ట్ వ్యవహారంలో ఇప్పాల రవీంద్రరెడ్డిని పక్కన పెట్టాలని తేల్చి చెప్పారు. తాము పంపిన ఈమెయిల్‌కు వెంటనే సమాధానం కూడా ఇవ్వాలన్నారు.

మళ్లీ మండుతున్న భానుడు

- 108 మండలాల్లో వడగాలులు

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం జనాలను భయపెడుతోంది. నెత్తిన నిప్పుల కుంపటిని పెట్టుకున్నట్లు చమటలు పట్టిస్తోంది. ఈ వేసవి చాలా హాట్ అని ఇప్పటికే వచ్చిన అంచనాలు నిజం చేస్తూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనికి తోడు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంట్లో ఏసీలు, ఫ్యాన్లు లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ఏప్రిల్, మే నెలల్లో మండే సూర్యుడి భగభగలు అందరికీ తెలిసిందే. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇటీవల కొంత మేర తగ్గిన ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగనున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. మంగళవారం అత్యధికంగా నంద్యాల జిల్లా రుద్రవరంలో 41.6 డిగ్రీలు, ప్రకాశం జిల్లా దరిమడుగులో 41.1, నెల్లూరు జిల్లా సోమశిలలో 40.9, అన్నమయ్య జిల్లా పూతనవారిపల్లి, చిత్తూరు జిల్లా పి.పల్లి, వైఎస్సార్ జిల్లా అట్లూరులో 40.1, తిరుపతి జిల్లా రేణిగుంటలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో వడగాలులు వీచాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. బుధవారం 108 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. విజయనగరం జిల్లాలో 21, శ్రీకాకుళంలో 15, తూర్పుగోదా వరిలో 13, పార్వతీపురం మన్యంలో 10, అల్లూరి సీతారామరాజులో 8, పల్నాడులో 8, అనకాపల్లిలో 7, కాకినాడలో 7, ఎన్టీఆర్‌లో 6, ఏలూరులో 5, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో 3, గుంటూరులో 3, కృష్ణా జిల్లాలో 2 మండలాల్లో వడగాలులు వీయొచ్చని పేర్కొన్నారు. గడిచిన రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో వాతావరణం కాస్త చల్లబడింది. మరోవైపు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు తగ్గుముఖం పట్టాయి. కాస్త కుదుటపడేలోపే మళ్లీ భానుడు మండిపోతున్నాడు.

ఎంఎంటీఎస్ రైలు అత్యాచారయత్నం,

ఉప ఎన్నికల అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

విమర్శించారు. యువతను వ్యసనాలకు బానిస చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన దుయ్యబట్టారు.

ఆ భూమిని స్వాధీనం చేసుకున్నాం

గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపులను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఆ భూమిని దక్కించుకునే ప్రయత్నాలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధికి కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, అందులో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు, సింహాలేమీ లేవని, కొన్ని గుంటనక్కలు ఆ భూమి చుట్టూ చేరి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆ భూమిని అభివృద్ధి కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు.

ఉప ఎన్నికలు రాబోవు

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ అలాంటిదేమీ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులెవరికీ ఉప ఎన్నికలు వస్తాయనే ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇలాంటి అంశాల మీద దృష్టి సారించకుండా ప్రజా సమస్యలపై పని చేయాలని హితవు పలికారు. తాను రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించానని ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మార్పు కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

సంపాదకీయం

న్యాయవ్యవస్థ పతనానికి కారణం ఎవరు?

మృగాలు వేటాడి తమ ఆకలిని తీర్చుకున్న తర్వాత శాంతిస్తాయి కాని అవినీతి అనే ఆకలి ఉన్న మనిషి అంత త్వరగా శాంతించడు. ఆఫీసుల్లో, రహదారుల కూడళ్లలో, ప్రార్థనా మందిరాల్లో అంతటా మనిషి మనిషిని వేటాడడం మనకు కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాల్లో కోట్ల రూపాయలు ప్రవహిస్తూనే ఉంటాయి. రాజకీయ పార్టీలకు నిధుల సమీకరణ ఎవరి ద్వారా చేయాలో బాగా తెలుసు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకి నిధుల సమీకరణకు అనేక మార్గాలు ఉంటాయి. ఎందుకంటే అన్ని వ్యవస్థలూ వారికి అనుకూలంగా పనిచేస్తాయి. హవాలా మార్గాలు దేశమంతటా విస్తృతంగా పనిచేస్తూనే ఉంటాయి. పార్లమెంట్‌లో కీలకమైన ఓటింగ్ జరిగినప్పుడు ప్రజాప్రతినిధులను ప్రలోభపరిచిన ఉదంతాలు, నిండు సభలో నోట్ల కట్టలు రెపరెపలాడిన సంఘటనలు ఎన్నో. ఈ దేశంలో పెద్ద నోట్ల రద్దు జరిగినప్పుడు కూడా డబ్బు ప్రవాహం ఆగనే లేదు. అప్పుడప్పుడూ ఆదాయపన్ను శాఖ, ఈడీ అధికారులు దాడులు చేసి కోట్ల రూపాయల నోట్ల కట్టలను ఏ మంత్రి పీఏ ఇంటిలోనో, ఏ అధికారి నివాసంలోనో పట్టుకున్నట్లు వార్తలు వస్తాయి. కాని ఇది కంటితుడుపు మాత్రమే. భారతదేశంలో అవినీతి సర్వాంతర్యామి. 62 శాతం మంది భారతీయులు తమ పనులకోసం ఎప్పుడో ఒకప్పుడు లంచాలు చెల్లించినవారేనని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. గత ఏడాది ఈ సంస్థ ప్రకటించిన నివేదిక ప్రకారం 180 దేశాల్లో భారతదేశం అవినీతి 96వ ర్యాంకును సాధించింది. స్కూలు అడ్మిషన్ల నుంచి సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలు వరకూ ఏ రంగమూ అవినీతికి మినహాయింపు కాదని, లైసెన్స్‌రాజ్ రద్దయినా ఈ దేశంలో ప్రైవేట్ రంగం అత్యధికంగా ప్రభుత్వ రంగంలో పెద్దల చుట్టూ తిరగాల్సి వస్తోందని అందరికీ తెలుసు. 'భారత దేశంలో ఏ బడా ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ ప్రాపకం లేకుండా ఎదిగిందో చెప్పండి'. అని కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో ప్రశ్నించారు. భారత దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ఎంత బలంగా వేళ్లూనికొని ఉన్నదో రాజకీయ నాయకుల కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? ఈ నేపథ్యంలో గతవారం ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్లకట్టలు దొరికాయని వార్తలు రావడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. న్యాయమూర్తులు సంపాదనకు అతీతులని ఈ దేశంలో ఎంతమంది విశ్వసిస్తున్నారు? న్యాయమూర్తులను ప్రలోభపెట్టి తీర్పులను అనుకూలంగా తెప్పించుకునేందుకు, లేదా కేసులను వాయిదా వేయించుకునేందుకు నిరంతర ప్రయత్నాలు చేసేవాళ్లు నిరంతరం ఎక్కడో ఒకచోట తటస్థిస్తూనే ఉంటారు. 'న్యాయమూర్తులేమీ దేవతలు కాదు, వారు కూడా ఇదే సమాజంలో భాగం' అని ప్రముఖ న్యాయవాది రాంజెత్మలానీ ఒక సందర్భంలో చెప్పారు. న్యాయవ్యవస్థ లోపాల గురించి అనేక రచనలు వచ్చాయి. రావి శాస్త్రి న్యాయవ్యవస్థలో కుళ్లును బట్టబయలు చేశారు. 'కోర్టు అంటే ఏమిటో తెలుసా.. అదొక పెద్ద అడవి. అడవిలోకి వచ్చినవాడిదే పారపాటు కాని మనది కాదు. అక్కడ హైనాల వంటి పెద్ద పెద్ద జంతువులుంటాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మననే తినేస్తాయి..' అని రావి శాస్త్రి రచించిన 'మాయ' అనే కథలో న్యాయస్థానాల గురించి అభివర్ణిస్తారు. 'ప్లీడరు బాబూ సెప్తున్నా విను. ఏ మనిషీ మంచోడని ఎవరు చెప్పినా నేను నమ్మను.ఈ లోకంలో డబ్బూ యాపారం తప్ప మరేటీ లేదు' అని ముత్యాలమ్మ అనే సారా అమ్ముకునే స్త్రీ ద్వారా ఆయన చెప్పిస్తారు. న్యాయమూర్తుల్లో ఎంత శాతం మంది అవినీతిపరులో అన్న విషయంపై చాలా కాలంగా చర్చ జరుగుతూనే ఉన్నది. సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న మార్కండేయ కట్జూ కూడా ఒకప్పుడు వ్యాఖ్యానించారు. మార్కండేయ కట్జూ కూడా యశ్వంత్ వర్మ మాదిరే అలహాబాద్‌కు చెందినవారే. అలహాబాద్ హై కోర్టులో తీవ్ర అవినీతికి పాల్పడుతున్న న్యాయమూర్తుల జాబితాను తాను అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లహోటీకి ఇచ్చానని, కాని ఆయన ఏ చర్యా తీసుకోలేదని ఖట్జూ వెల్లడించారు. తాను వారి అవినీతి గురించి సాక్ష్యాధారాలతో సహా బయటపెడతానని ఖట్జూ అన్నప్పుడు అలా చేయవద్దని జస్టిస్ లహోటీ ఆయనను బతిమిలాడారు. 'దయచేసి అలా చేయకండి. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి మనమే ప్రచారం చేస్తే రాజకీయ నాయకులు దాన్ని తమకు అనువుగా వాడుకుంటారు. జాతీయ జ్యుడిషియల్ కమిషన్‌ను నియమిస్తారు.' అని జస్టిస్ లహోటీ ఆయనను అభ్యర్థించారు. అవినీతిపరులైన ఆ న్యాయమూర్తుల్లో కొందరిని బదిలీ చేసి ఊరుకున్నారు. ఇప్పుడు జస్టిస్ యశ్వంత్ వర్మ విషయంలో అదే జరిగింది. అసలు న్యాయవ్యవస్థలో ఉన్న బలహీనతలను అధికారంలో ఉన్నవారు వాడుకొననిది ఎప్పుడు? అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం న్యాయవ్యవస్థ తనకు అనుకూలంగా ఉండాలనే భావిస్తుంది. దీన్ని ప్రతిఘటించి తన స్వతంత్రతను కాపాడుకునే ప్రయత్నాలు చేసిన, ప్రభుత్వాలు తప్పు చేస్తే నిలదీసిన న్యాయమూర్తులు లేకపోలేదు. న్యాయమూర్తుల నియామకాల్లో రాజకీయ జోక్యం ఉండరాదని తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కానియా

మహానగరంలో ఏదీ భద్రత?



ఆడపిల్లల భద్రతకు ప్రమాదం పొంచివున్నదని స్పష్టంగా కనబడుతున్నా కళ్లుమూసుకున్న పోలీస్ యంత్రాంగం సాక్షిగా హైదరాబాద్‌లో మొన్న శనివారం ఒక యువతిపై లైంగిక దాడి జరిగింది. ఎంఎంటీఎస్‌లో ప్రయాణిస్తుండగా బోగీలో ఎవరూలేని సమయం చూసి దుండగుడు దాడి చేయగా తప్పించుకునే యత్నంలో నడుస్తున్న రైలునుంచి ఆమె దూకి తీవ్ర గాయాలపాలైంది. పగలంతా కిక్కిరిసి వుండే ఎంఎంటీఎస్ రైళ్లు చీకటిపడే వేళకు దాదాపు ఖాళీ అవుతుంటాయి. జనం ఎక్కువున్న సమయాల్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా ఆడవాళ్ల బోగీల్లో ఎక్కి వెకిలిచేష్టలకు పాల్పడటం, సెల్‌ఫోన్లు, ఆభరణాలు అపహరించటం వంటివి పెరిగాయని అనేకులు చెబుతున్నారు. హిజ్రాల ఆగడాలు సరేసరి. ఒంటరిగా ప్రయాణించక తప్పని స్థితిలో ఈ అరాచకాలు ఇంకెంత మితిమీర గలవో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. ఈ మాదిరి ఉదంతాలపై నిత్యం ఫిర్యాదులు అందుతూనే ఉంటాయని మీడియా కథనాలు చెబుతున్నాయి. ప్రయాణికుల సంఘాలు కూడా ఆందోళనలు చేసినా పోలీసులు మేల్కొనలేదు. రైల్వే భద్రతా దళం(ఆర్‌పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీస్(జీఆర్‌పీ) విభాగం అసలు దీన్ని సమస్యగానే భావించలేదు. ఆ విభాగాలు కర్తవ్య నిర్వహణలో విఫలం కావటమే నిజమైన సమస్య. కనీసం చీకటిపడింది మొదలు అర్ధరాత్రి సర్వీసులు ఆగిపోయే వరకైనా బందోబస్తు అవసరమని గ్రహించలేదు. సరిగదా అంతక్రితం ఎంఎంటీఎస్ రైళ్లలోవుండే హెూంగార్డుల్ని సైతం ఈమధ్య తొలగించారంటున్నారు. హైదరాబాద్ నగరంలో సుమారు 30 ఎంఎంటీఎస్ స్టేషన్లువుంటే కేవలం పది స్టేషన్లలో మాత్రమే భద్రత ఉండటం, అది కూడా అంతంత మాత్రం కావటం దారుణం. స్టేషన్లలో అక్కడక్కడ పేరుకు ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ కానిస్టేబుళ్లు కనబడుతుంటారు. కానీ మహిళల కోచ్‌లు ఎలావున్నాయో, భద్రత ఏ మేరకు అవసరమో గమనించేపాటి పని కూడా వారినుంచి ఆశించే స్థితి లేదంటే నిర్వాహకులు సిగ్గుపడాలి. సాంకేతికత విస్తరించిన ఈ కాలంలో కూడా దాన్ని సవ్యంగా వినియోగించలేని అశక్తతలో ప్రభుత్వాలుండటం విచారకరం. హైదరాబాద్ నగర శివారులో 2019 నవంబర్‌లో ఒక మహిళా వైద్యు రాలిని అపహరించి, ఆమెపై అత్యాచారం జరిపి హత్య చేసిన ఉదంతం చోటు చేసుకున్నప్పుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దాన్ని తెలంగాణకు సంబంధించిందిగా చూడలేదు. అలాంటి పరిస్థితి ఏపీలో తలెత్తకూడదన్న సంకల్పంతో పోలీస్ వ్యవస్థను కదిలించి కేవలం మూడు నెలల వ్యవధిలోనే దిశ యాప్ అందుబాటులోకి తెచ్చారు. దిశ ప్రత్యేక పోలీస్ స్టేషన్లు నెలకొల్పారు. లక్షలాదిమంది ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవటంవల్ల ఆపత్కాలంలో అనేకమందిని రక్షించటం సాధ్యమైంది. 2021 సెప్టెంబర్‌లో ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష రాయటానికి ఢిల్లీ వెళ్లిన ఏపీ యువతి తెల్లారుజామున దిగి ఆటో ఎక్కాక కీడు శంకించినప్పుడు దిశ యాప్ వల్లే పోలీసులను అప్రమత్తం చేసింది. ఏపీ పోలీసుల సమన్వయంతో ఆమె క్షేమంగా పరీక్ష రాసింది. తిరిగి ఏపీకి వెళ్లే రైలు ఎక్కేవరకూ సాయం దొరికింది. హైదరాబాద్‌లో బెంగళూరు వెళ్లే రైలెక్కిన మహిళ సైతం ఈ యాప్‌ను ఉపయోగించుకునే తనను తాను రక్షించుకోగలిగింది. దేశంలో ఏ మూలనున్నా ఈ యాప్ ద్వారా సమాచారం అందుకుని మహిళలను రక్షించిన ఉదంతాలు కోకొల్లలు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక వెనకా ముందూ చూడకుండా దీన్ని రద్దుచేశారు. తొమ్మిది నెలలు జాప్యంచేసి, అదే యాప్‌కు సురక్షా అనే పేరు తగిలించి ఈ నెల మొదటివారంలో మళ్లీ తీసుకొచ్చారు. వేషం మారిన ఈ యాప్‌పై మహిళల్లో పెద్దగా ప్రచారం చేసిన దాఖలా కూడా లేదు. అఘాయిత్యాలు మితిమీరిన ఈ కాలంలో దిశవంటి యాప్‌ను కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేవరకైనా కొనసాగించాలన్న ఇంగితజ్ఞానం కూటమి ప్రభు త్వానికి లేకపోయింది. బహుశా ఆ యాప్ కొనసాగివుంటే ఎంఎంటీఎస్‌లో ఆపదలో చిక్కుకున్న యువతికి అది ఆసరాగా నిలిచేదేమో! ఎక్కడో వేరే రాష్ట్రంలోవున్న యువతులకు ఆపత్కాలంలో సాయపడటం మాట అటుంచి, తాడేపల్లిలో డీజీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో దుండ గుల బారిన పడిన మహిళను కూడా కాపాడలేని అశక్తతలో ఏపీ పోలీసులు కూరుకుపోయారు. ఫలితంగా ఆ మహిళపై దుండగులు అత్యాచారం చేసి, హతమార్చారు. అదే ప్రాంతంలో మొన్న జనవరి 31న మరో మహిళ బలైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈమాదిరి అఘాయిత్యాలకు అంతేలేదు. ఎంఎంటీఎస్ ఉదంతంలో రైల్వే పోలీసులు బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. దుండ గుడు పట్టుబడవచ్చు కూడా. ఈ ఉదంతం పోలీసులకు ఎలాంటి గుణపాఠం నేర్పిందోగానీ మళ్లీ మరోటి జరిగేవరకూ పట్టనట్టు వ్యవహరించే ధోరణికి ఇకనైనా స్వస్తి పలకాలి. ఖర్చు తగ్గించుకుని లాభార్జన చేయాలన్న యావ భద్రతకు తూట్లు పొడుస్తుందన్న సంగతి ఎంఎంటీఎస్ నిర్వాహకులు తెలుసుకోవాలి. ఆకతాయిలూ, అసాంఘిక శక్తులూ, యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించేవారూ తమకేం కాదన్న భరోసాతో ఉండటం మహిళలకూ, పిల్లలకూ ప్రాణాంతకమవుతుంది. రైల్వే స్టేషన్లతోపాటు బోగీల్లో సైతం సీసీ కెమెరాలుంటే, వాటిని నిత్యం పర్యవేక్షిస్తుంటే, తక్షణం చర్యలు తీసుకునే యంత్రాంగం పనిచేస్తే ఆగడాలను అరికట్టడం సులభమవుతుంది. అలాగే మహిళల రక్షణకు తగిన యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలి. గడప దాటితే క్షేమంగా తిరిగొస్తామో లేదోనన్న భయాందోళనల మధ్య పొరులు బతికే దుఃస్థితి ఉండటం మంచిదికాదని ప్రభుత్వం, రైల్వేశాఖ గుర్తించాలి.

పీఎస్‌యూల్లో వాటా విక్రయం వాయిదా

ప్రస్తుత మార్కెట్ ఒడిదుడుకుల కారణంగా రాబోయే నెలల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సీపీఎస్‌ఈ) వాటాల విక్రయం విషయంపై ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కేంద్రం పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనలు ఉన్నప్పటికీ మార్కెట్ పరిస్థితులను బట్టి ప్రణాళికాబద్ధమైన ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్-లిస్టెడ్ కంపెనీల్లో వాటా విక్రయం)ను ఒకటి నుంచి రెండు నెలలు వాయిదా వేయవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ కంపెనీల్లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను చేరుకోవాలని గతంలోనే నిర్ణయించుకున్నారు. అయితే చాలా కంపెనీల షేర్లు 2024 నమోదైన గరిష్ట స్థాయిలతో పోలిస్తే 30 శాతం నుంచి 60 శాతం వరకు క్షీణించాయి. ప్రస్తుతం యూకో బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వంటి పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో కొంత వాటాను తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సంస్థాగత వాటా విక్రయ ప్రక్రియ ద్వారా రూ.1,436 కోట్లు సమీకరించగా, మిగిలిన మూడు బ్యాంకుల్లో వాటా విక్రయాలకు సిద్ధంగా ఉంది. మార్కెట్ ఒడిదొడుకుల నేపథ్యంలో అందుకు మరో రెండు నెలల వరకు సమయం పట్టవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

డివిడెండ్ల రూపంలో రూ.1.4 లక్షల కోట్లు

వాటాల అమ్మకాలు మందగించినప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సీపీఎస్‌ఈ డివిడెండ్ల నుంచి గణనీయమైన రాబడిని సమకూర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీపీఎస్‌ఈలు 2025 మార్చి 31 నాటికి మేజర్ వాటాదారుగా ఉన్న ప్రభుత్వంతోపాటు ఇతర

పెట్టుబడిదారులకు సుమారు రూ.1.40 లక్షల కోట్ల విలువైన డివిడెండ్లను పంపిణీ చేస్తాయని కొందరు భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ప్రభుత్వానికి సీపీఎస్‌ఈల నుంచి డివిడెండ్ల రూపంలో రూ.70,000 కోట్లు, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ.9,300 కోట్లు సమకూరినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

జంప్‌సూట్స్ జోరు ఫ్యాషన్‌జి

అన్నిసార్లూ తీరికగా సింగారించుకునే సమయం ఉండదు. ఒక్కోసారి క్షణాల్లో తయారు కావల్సి వస్తుంది. అలాంటి సందర్భాల్లో తక్కువ శ్రమతో ఎక్కువ ఆకర్షణీయంగా కనిపించాలనుకుంటే, నిస్సందేహంగా జంప్‌సూట్స్‌ను ఎంచుకోవచ్చు. ఈ వినూత్న డ్రస్సుల మీద ఓ లుక్కేద్దామా? ఈ డ్రస్‌లు అన్ని వయసుల వారికీ నప్పుతాయి. వైవిధ్యంగా, విభిన్నంగా కనిపించాలనుకుంటే, మరో ఆలోచన లేకుండా జంప్‌సూట్స్‌ను ఎంచుకోవాలి. అన్ని సందర్భాలకూ, వేడుకలకూ నప్పే ఈ దుస్తులు భారీ హంగులతో కూడా రూపొందుతున్నాయి. ఫ్యూజన్ లుక్‌తో కనిపించేలా పట్టుతో కూడా తయారవుతున్నాయి. శాటిన్, సింథటిక్, కాటన్...ఇలా పలు రకాల వస్త్రాల్లో దొరుకుతున్నాయి.

సొబగులు జోడించి...

జంప్‌సూట్‌లో సంప్రదాయబద్ధంగా కనిపించాల నుకుంటే ఆక్సిడైజ్డ్ ఝుంకాలు, చాంద్‌బాలీలు పెట్టుకోవాలి. మెరుపులీనే నెక్లెస్, జుత్తీలు, కోల్హాపురి చెప్పులతో మ్యాచ్ చేయాలి. ఆ?ధునికంగా కనిపించాలనుకుంటే స్లింగ్ బ్యాగ్, హైహీల్స్ ధరించాలి. స్లీవ్‌లెస్ జంప్‌సూట్ వేసవి సెలవుల విహారాలకు అనువుగా ఉంటాయి. ఎక్కువ వదులుగా ఉండే కాటన్ జంప్‌సూట్స్ స్నేహితులతో కాలక్షేపం చేసే సాయంకాలపు విహారాలకు అనువుగా ఉంటాయి.

శరీరాకృతికి తగ్గట్టు...

పియర్ షేప్ ఉన్నవారు వెడల్పాటి కాళ్లతో కూడిన జంప్‌సూట్ ఎంచుకోవాలి. యాపిల్ శరీరాకృతి కలిగిన వాళ్లు సన్నని నడుమును హైలైట్ చేయడం కోసం ఒంటికి హత్తుకునే జంప్‌సూట్ వేసుకోవాలి. ఆకర్షణీయమైన శరీరాకృతి కలిగిన వాళ్లు ర్యాప్ జంప్‌సూట్ వేసుకోవచ్చు. ఇక అవర్‌గ్లాస్ శరీరాకృతి కలిగిన వాళ్లు బెల్టెడ్ జంప్‌సూట్ ఎంచుకోవాలి. మిక్సింగ్, మ్యాచింగ్ ఇబ్బంది లేదు కాబట్టి నచ్చిన జంప్‌సూట్స్‌ను అందుబాటులో ఉంచుకుంటే, చటుక్కున అందుకుని క్షణాల్లో సిద్ధమైపోవచ్చు.

అందంగా ఆరోగ్యంగా

మంచి అలవాట్లతో శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి అనారోగ్యమూ దరి చేరదు. అందంగా ఆరోగ్యంగా ఉండేందుకు జాగ్రత్తలు ఇవే. చేతులను తరచూ శుభ్రం చేసుకుంటూ ఉండాలి. సబ్బు లేదా హ్యాండ్ వాష్‌తో కనీసం ఇరవై సెకన్లు రుద్దుతూ కడుక్కోవాలి. అప్పుడే చేతులపై ఉండే హానికర బ్యాక్టీరియాలు, వైరస్‌లు నశిస్తాయి. రోజుల తరబడి తువాళ్లను ఉతకకుండా ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరం. రెండు రోజులకు ఒకసారి తువాళ్లను ఉతకాలి. తడి తువాలుతో తుడుచుకోవడం కూడా మంచిది కాదు. ఒకసారి ఉపయోగించిన తరవాత తువాలును ఎండలో ఆరవేయాలి. గోళ్లను వారానికి ఒకసారి కత్తిరించుకోవాలి. గోళ్లలో మురికి చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. గోళ్ల విషయంలో అశ్రద్ధ కనబరిస్తే శరీరంలోకి హానికారక క్రిములు ప్రవేశిస్తాయి. టూత్‌బ్రష్‌లో కూడా హానికర బ్యాక్టీరియాలు చేరుతూ ఉంటాయి. కాబట్టి టూత్‌బ్రష్‌ను కనీసం మూడు నెలలకు ఒకసారి మార్చుకుంటూ ఉండాలి. రోజుకి రెండుసార్లు బ్రష్ చేయాలి. ముఖాన్ని చేతులతో పదేపదే తాకకూడదు. చేతుల మీద ఉండే క్రిములవల్ల ముఖంపై మొటిమలు, బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. రోజూ ముఖాన్ని సున్నిపిండితో రుద్ది చల్లని నీళ్లతో కడుక్కోవాలి. మేకప్ కిట్స్, రేజర్లు, దువ్వెనలు, తువాళ్లు, చేతిరుమాళ్లు ఇతరులతో పంచుకోవద్దు. దీనివల్ల వ్యక్తిగత శుభ్రత మెరుగుపడుతుంది. బజారు నుంచి తీసుకొచ్చిన పళ్లు, కూరగాయలను ఉప్పు, పసుపు వేసిన నీళ్లతో కడగడం మంచిది. దీనివల్ల వాటిపై ఉండే

పురుగుమందుల అవశేషాలు, హానికారక క్రిములు నశిస్తాయి. షూస్, చెప్పులను ఇంట్లో ఉంచకూడదు. వారానికి ఒకసారి వీటిని శుభ్రం చేసుకోవాలి. సాక్స్‌ని ఉతకకుండా ధరించకూడదు. బకెట్ వేడి నీళ్లలో రెండు చెంచాల ఉప్పు, ఒక చెంచా పసుపు వేసి కలిపి అందులో పాదాలు ఉంచి అరగంట తరవాత సబ్బుతో రుద్ది కడుక్కుంటే పగుళ్లు, అలెర్జీలు దరి చేరవు.

రేషన్ కార్డ్ ఈకేవైసీ గడువును పొడగించాలి

ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు

కర్నూలు జిల్లా **మార్చి 26:** ఎమ్మిగనూరు రేషన్ కార్డ్ ఈకేవైసీ చేసుకునేందుకు ఏప్రిల్ చివరివరకు గడువు పొడగించాలని ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు.బుధవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఈకేవైసీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు సమయం ఉందని,కానీ గ్రామీణ ప్రజలు సుదూర ప్రాంతాలకు అయినా హైదరాబాద్ బెంగళూరు గుంటూరు ముంబై ప్రాంతాలకు వలస వెళ్లారని తెలిపారు. అలాగే వరుస సెలవులు పండగలు ఉండడంతో ఈ కేవైసీ పూర్తి చేయడం సాధ్యం కాదని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డ్ ఈ కేవైసీ గడువును ఏప్రిల్ చివరి రోజు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు ఇంటి వద్దకు వచ్చి ఈ కేవైసి పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ. ఎఫ్.టి యు డివిజన్ నాయకులు బాబు,పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ మునెప్ప,నాయకులు హనుమంతప్ప,రాజు,మునిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

ఎస్.మునేప్ప ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

కర్నూలు జిల్లా **మార్చి 26:** ఎమ్మిగనూరు కార్మిక హక్కుల సాధన కోసం కార్మికుల ఉద్యమించాలని,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. అనంతరం ఎమ్మిగనూర్ సిపిఐ కార్యాలయం లెనిన్ భవనందు ఏఐటీయూసీ కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ మే డే కు చరిత్రలో ఎంతో ప్రాధన్యత ఉంది,వేలాది మంది అమెరికా కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పనిగంటలు తగ్గించాలని పని భద్రత కావాలని డిమాండ్ చేస్తు అమెరికా పెట్టుబడి దారి ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, ఆ పోరాటంలో అనేకమంది కార్మికుల ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల హరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, ముఖ్యంగా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడాన్ని తక్షణమే విరమించాలి, ప్రభుత్వ రంగాల సంస్థ బ్యాంక్ ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే మార్గం పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ రంగాల్లో సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలి హమలీ ఆటో కార్మికుల ప్రభుత్వ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి నెలకు 3000 పింఛన్ ఇవ్వాలి. భవన నిర్మాణం సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించాలి ఇసుక ఉచితంగా సరఫరా చేయాలి ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ప్రతినెల ఒకటో తేదీ జీతాలు చెల్లించాలి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి మున్సిపల్ పరిధిలో పనిచేసిన చనిపోయిన కార్మికులు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి విద్యుత్ మీటర్ రిడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి కనీస వేతనాలు అమలు చేయాలి ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర, సుంకన్న, శివకృష్ణ, వీరాంజనేయులు, కాజా, వీరేష్,వీరేంద్ర,ఈరన్న, నర్సింలు, రాజా, శేఖర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

బ్యాంకర్లు రైతుల నుండి బలవంతపు వసూళ్లు ఆపాలి.

రైతులు రుణాలు చెల్లించడానికి గడువు ఇవ్వాలి.

వైయస్సార్సీపి మండల ప్రధాన కార్యదర్శి బోయ నాగప్ప డిమాండ్

ఆలూరు **మార్చి 26:** ఆలూరు మండలంలో వైయస్సార్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మొలగవల్లి బోయ నాగప్ప మాట్లాడుతూ మండలంలో పలు సొసైటీ బ్యాంకుల్లో రైతులు వ్యవసాయ రుణాలు పలు స్కీముల కింద తీసుకొన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి పెట్టారు. వర్షాలు లేక అరకొర పంటలు పండ్డాయి. కనీసం పండిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబోమంటున్నారు. ఈ తరుణంలో సొసైటీ బ్యాంక్ అధికారులు బకాయిలు చెల్లించాలని రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. చిప్పగిరి మండలంలోని పలు గ్రామాలలో రైతుల ఇండ్లలో ఉన్న టీవీలు, ఫ్రిజ్లు, బైక్లు, ట్రాక్టర్లు మొదలగు వాటిని తీసికెళ్లడం , బ్యాంక్ అధికారులు జప్తు చేయడం రైతులను అవమానపరచడమేనని ఇలాంటి ఘటనలు ఇంతటితో ఆపేయాలని, పునరావృత్తం కాకుండాగా, కనీసం రుణాలు చెల్లింపుకు గడువు ఇవ్వాలని మండల ప్రధాన కార్యదర్శి బోయ నాగప్ప డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలోని ఆలూరు ,హాలహార్వి, చిప్పగిరి, హొలగుంద, ఆస్పరి, దేవనకొండ ఆరు మండలాల రైతులతో కలిపి పెద్ద ఎత్తున బ్యాంకుల ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. బ్యాంకర్లు బలవంతపు వసూళ్లు ఆపాలన్నారు.

పోలీస్ స్టేషన్ కు సీసీ కెమెరాలు బహుకరించిన నంది శ్రీను

ప్రకాశం జిల్లా , **మార్చి 26:**గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ కు టిడిపి నాయకులు నంది శ్రీనివాసులు సీసీ కెమెరాలు బహుకరించారు. అసాంఘిక కార్యకలాపాలు చెక్ పెట్టేందుకు సిసి కెమెరాలు, డ్రోన్ ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ దామోదర్ దాతల సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు నంది శ్రీను ఎస్పీ దామోదర్ ఆలోచనలకు ఆకర్షితులై 10 సీసీ కెమెరాలను గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కు బుధవారం అందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టే అవకాశం ఉందని సీఐ సురేష్ అన్నారు. అర్బన్ పోలీస్ స్టేషన్ కు 40 వేలు విలువచేసే సీసీ కెమెరాలు అందించిన నంది శ్రీనును సీఐ సురేష్ అభినందించారు.

రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలి

మార్చి 26: విడపనకల్లు మండలం పోలికి గ్రామంలో పొలంపిలుస్తోంది లో భాగంగా బుధవారం భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం గురించి రైతులకు అవగాహన భూసార సహాయ వ్యవసాయ సంచాలకులు పుష్పాలత భూసార పరీక్ష కేంద్రం ఎరువుల వినియోగం భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా చేసిన చో భూమి యొక్క ఆరోగ్యం కాపాడవచ్చు సేంద్రియ ఎరువుల వినియోగ పెంచినచో భూమి లో కార్బన శాతం వృద్ధి చెంది నాణ్యమైన మరియు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారుకావున ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవటం ద్వారా భూమిలోని పోషల స్థాయికి అనుగుణంగా ఎరువుల వినియోగించవచ్చు అన్నారు ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ప్రతాప్ భూసార పరీక్షా కేంద్రం ఏఓ హెచ్ పెన్నయ్య, ఏఈఓ రాఘవేంద్ర, విఏఏ రమేష్ నాయిక్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

:- ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మార్చి 26: పత్తికొండ :- ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కుల బాధితులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 14 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 10, 93,600 రూపాయలు మంజూరైందన్నారు. ఆపదలో ఆర్థిక సహాయం చేస్తూ కుటుంబానికి

పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నాడని ఆయన తెలిపారు. మద్దికేర మండలం ఎం అగ్రహారానికి చెందిన జయశ్రీ కి 31112/- రూపాయలు, క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరి గ్రామానికి చెందిన మజ్జిగ లక్ష్మీదేవి కి 81000/- రూపాయలు, టి గోకుల్ పాడు కు చెందిన పింజరి వన్నూరు కి 71000/-రూపాయలు, కోయిలకొండ గ్రామానికి చెందిన

చింతమాను గాయత్రి కి 3500/-రూపాయలు, అముకుతాడు గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి వారికి 1,42,680/- రూపాయలు, వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన ఎముగాని లక్ష్మీదేవి కి 30028/ రూపాయలు, లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బాసం లక్ష్మీదేవి కి 23920/- రూపాయలు, తుగ్గిలి మండలం రామలింగాయపల్లి గ్రామానికి చెందిన మహానంది కి 50000/- రూపాయలు, రామకొండ గ్రామానికి చెందిన కే సుజాత కి 49620/- రూపాయలు, చెన్నంపల్లి గ్రామానికి చెందిన కడిమెట్ల హనుమత్ రెడ్డి కి 20000/- రూపాయలు , గుత్తి ఎర్రగుడి గ్రామానికి చెందిన హెూసూరు చరణ్ తేజ కి 53150/- రూపాయలు, బొల్లవాని పల్లి గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కి 201153/- రూపాయలు, పత్తికొండ టౌన్ చెందిన నట్టల సరిత రాణి కి 279378/- రూపాయలు, పత్తికొండ మండలం చందోలి గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి కి 25000/- రూపాయల చెక్కులను ఆయన అందించారు. ఈసందర్భంగా బాదితులు ఎమ్మెల్యే కేయి కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికేర మాజీ జడ్పీటీసీ పోతుల పురుషోత్తం చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకుడు పందికోన రామానాయుడు, తిమ్మయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా ఆప్టా సేవలాల్ నాయక్

కర్నూలు : **మార్చి 26:** ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ ఆదేశాల ప్రకారం 2025 -27 కు గాను కర్నూలు జిల్లా ఎఫ్ ఏ పి టి ఓ కార్యవర్గ ఎన్నిక కర్నూలు జిల్లా ఎస్ టీ యు భవన్ యందు 26.03.2025 వ సాయంత్రం 5 గంటలకు జరిగింది.ఈ కార్యక్రమం నకు రాష్ట్ర పరిశీలకుడు గా రాష్ట్ర ప్యాప్తో కో ఛైర్మన్ మరియు కర్నూలు జిల్లా ఫాప్తో ఇంచార్జి కాకి ప్రకాష్ రావు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం యందు 13 సభ్య సంఘాల జిల్లా అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి హాజరు కావడం జరిగింది. ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా) జిల్లా ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ ను ఫెప్టో కర్నూలు జిల్లా ఛైర్మన్ గా , సెక్రెటరీ జనరల్ గా జి భాస్కర్ (బి టి ఎ),కో ఛైర్మన్ లు గా వై నారాయణ ,వి జి వెంకట రాముడు (డి టి ఎఫ్), ఎస్ గులాబ్ భాష (రూట), రాజేష్ (ఎస్ సి/ఎస్ టి యూనియన్) డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా యు రవికుమార్ (యు టి ఎఫ్), టి కె జనార్ధన్ (ఎస్ టి యు), ఎస్ ఇస్మాయిల్ (ఎ పి టి ఎఫ్ 1938), కోశాధికారి గా ఎన్ రంగన్న (ఎ పి టి ఎఫ్ 257) నుండి ఎన్నిక కావటం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమము లో నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), ఎస్ గోకారి (ఎస్ టి యు),మరియనందం(ఎ పి టి ఎఫ్ 1938), తిమ్మప్ప (డి టి ఎఫ్) మధుసుధన్ రెడ్డి (ఆప్టా) మొదలైన జిల్లా నాయకులు పాల్గొనటం జరిగింది.

నంద్యాల ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు..

నంద్యాల **మార్చి 26:** వక్తలుగా హైదరాబాద్ అమోర్ హాస్పిటల్ వైద్యులు ఆధునిక చికిత్సా విధానాలతోఎముకల క్యాన్సర్ కు మెరుగైన ఫలితాలు: ప్రముఖ ఎముకల, కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్. కిషోర్ రెడ్డి భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ కూకట్ పల్లి అమోర్ హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో అమోర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,సీనియర్ ఎముకలు,కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిషోర్ రెడ్డి "ఎముకలు, కీళ్ల చికిత్సలలో ఆధునిక పరిణామాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ ఆధునిక పరికరాల సహకారంతో నెలల పిల్లల నుండి వృద్ధాప్యంలో ఉన్న వారి వరకు ఎముకలకు వచ్చే కాన్సర్ లకు నూతన శస్త్ర చికిత్స విధానాల ద్వారా మెరుగైన, నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అవయవాలకు ప్రమాదాలలో వికలత్వం వస్తే మామూలు స్థాయికి తీసుకువచ్చే పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు గొప్ప వరంగా మారాయి అన్నారు. అమోర్ హాస్పిటల్ పరిపాలనాధికారి, ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ బుడ్డా శ్రీకాంత్ రెడ్డి సదస్సులో మాట్లాడుతూ అమోర్ హాస్పిటల్ లో ఎముకలు కీళ్ల అత్యాధునిక శస్త్ర చికిత్సల విభాగంతో పాటు వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాలలో ప్రజలకు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. తమ ఆసుపత్రి సేవా దృక్పథంతో రోగులకు సహకరిస్తుందన్నారు.వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ కాతా మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ వసుధ రాణి, అమోర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ సీతారామమూర్తి,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

పోషణ బి పడాయిభీ అంగన్వాడీ కార్యకర్తల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు.

ఆత్మకూరు **మార్చి 26:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ నందు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ముగించడం జరిగింది, ఈ శిక్షణలో భాగంగా మొదటి రోజు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల యొక్క పోషణ మరియు విద్య, రెండవ రోజు పిల్లల యొక్క లోప పోషణ గుర్తింపు పిల్లల యొక్క బరువులు ఎత్తులు తూచడం ద్వారా లోప పోషణ కలిగిన పిల్లలను గుర్తించి వారి యొక్క సలహాలు సంప్రదింపులు, వారిని ఎలా సంరక్షించాలి, సమతుల ఆహారంపై అవగాహన కార్యక్రమం పై శిక్షణ ఇవ్వడం జరిగింది, మూడవ రోజు దివ్యాంగుల పిల్లలను ఎలా గుర్తించాలి, పుట్టినప్పటినుంచి ఆరు సంవత్సరాల్లో పిల్లలను పిల్లలను అంగవైకల్యం ను గుర్తించి, తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఎలా ఇవ్వాలి అనే కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ మంగావల్లి గారు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ, ఆశీర్వాదమ్మ, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

రామాలయ నిర్మాణానికి స్థలం ఇప్పించాలి .

ఆదోని : **మార్చి 26:** అమరావతి నగర్ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో అమరావతి నగర్ ప్రజలతో కలిసి కౌన్సిలర్ లలితమ్మ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి వాల్మీకి ని కలిసి వినతిపత్రం సమర్పించి వార్డు లోని న్యూ అమరావతి నగర్ కాలనీ దాదాపు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారందరికీ హిందూ దేవాలయం లేదని అందువల్ల పండుగలకు, పెళ్ళిళ్ళు చేసుకొనుటకు పేద ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని కౌన్సిలర్ లలితమ్మ ఎమ్మెల్యే పార్థసారథి గారికి వివరించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు తప్పకుండా కాలనీలో దేవస్థానము నిర్మించుకోవడానికి రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేయించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలవడానికి వచ్చిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తో పాటుగా కాలనీ మహిళలు, యువకులు ఎమ్మెల్యే పార్థసారథి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, సీనియర్ నాయకుడు దేశాయ్ చంద్రన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్,వెల్లాల మధుసూదనశర్మ, నూర్జహాన్, పరుశురాం పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్లో వ్యతిరేకించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత అన్ని మైనార్టీ సంఘాలపై లౌకికవాదులపై ఉంది...

నంద్యాల. **మార్చి 26:** ముస్లిం హక్కుల పోరాట సమితి వక్ఫ్ బోర్డు చట్టంలోని సవరణలు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తుందని ముస్లిం హక్కులపోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి యూను స్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. త్వరలో పార్లమెంట్లో చర్చకు రానున్న ఈ బిల్లును వ్యతిరేకించే విధంగా తెలుగుదేశం పార్టీపై ఒత్తిడి తీసుకురావడానికి అన్ని రకాలుగా రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రజాసంఘాలు కృషి చేశాయని ఆయన తెలిపారు. అయినప్పటికీ ఈ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వబోతుందని తెలుస్తుందని ఇది విచారకరమని మైనార్టీల మనోభావాలను గాయపరచట్టమేనని ఆయన అన్నారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి గతంలో బిజెపి తేచ్చిన అనేక చట్టాలకు మద్దతు ఇచ్చిందని ప్రకటిస్తున్నారని వైసీపీ కంటే తెలుగుదేశం పార్టీ ముస్లింలకు ఎక్కువ న్యాయం చేసిందని చెబుతున్నారని అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ న్యాయం చేసిందా వైఎస్ఆర్సిపి న్యాయం చేసిందా అనేది ప్రస్తుతం చర్చనీయాంశం కాదని ఈ బిల్లు వలన ముస్లింలకు తీరని అన్యాయం జరుగుతుందని కాబట్టి ఏ విధంగా అయినా ఈ బిల్లును అడ్డుకునే విధంగా అందరూ కృషి ఆయన తెలిపారు. ఈ బిల్లులో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు కొన్ని సవరణలు సూచించినప్పటికీ అవి ఎంత మాత్రం సరిపోవని ఈ బిల్లు ప్రకారం బోర్డులో చేసే కమిటీలలో ముస్లిం లు కాని వారికి స్థానం కల్పించటం చాలా అభ్యంతర కరమని ఆయన అన్నారు. ముస్లింల సంస్థలలో హిందువులకు స్థానం కల్పిస్తే హిందూ దేవాలయ కమిటీలలో ముస్లింలకు స్థానం కల్పిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పెక్కు అంశాలు ఈ బిల్లులో ఉన్నాయని అందుకోసమే దేశవ్యాప్తంగా ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని కాబట్టి చంద్రబాబు తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి ఈ బిల్లు చట్ట రూపంలో రాకుండా ఉండే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. చంద్రబాబు గ బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పటికీ ముస్లింలు మద్దతు తెలిపారని బాబు ని ఎప్పుడు సెక్యులర్ వాదిగానే ముస్లింలు చూస్తారని బాబు పై ఉన్న విశ్వాసాన్ని బాబు నిరూపించుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నాయకులు ఇచ్చే ఇఫ్తార్ విందులలో ముస్లింలు పాల్గొనటం పాల్గొనకపోవడం వారి విజ్ఞతకే వదిలి పెట్టాలని వారిపై ఒత్తిడి తేవడం మంచిది కాదని ఆయన ముస్లిం హక్కుల పోరాట సమితి రాజకీయ నాయకులు ఇచ్చే ఇఫ్తార్ విందుల లో పాల్గొన్న రాదని నిర్ణయించిందని మిగతా సంఘాలు వారి ఇష్ట ప్రకారం నడుచుకోవచ్చని ఆయన అన్నారు

వేసవిలో తరచూ నీరు తాగాలి: వేణుగోపాల్



మార్చి 26: మండల పరిధిలోని చాబాలలో హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎండలో ఎక్కువ తిరగడం, నీరు తక్కువ తీసుకోవడంతో శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బ బారిన పడాల్సి వస్తోందన్నారు. వడదెబ్బకు గురైన వారు సకాలంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు సైతం కోల్పోయే పరిస్థితిలో ఉంటాయన్నారు. సర్పంచ్ మల్లెల జగదీష్, సిహెచ్ఐ పావని, విజయ్ పాల్గొన్నారు.

నేడు పీలేరుమండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక.

పీలేరు **మార్చి 26:** పీలేరు మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుని ఎన్నిక గురువారం ఉదయం 10 గంటలకు నామినేషన్లు స్వీకరిస్తారని మధ్యాహ్నం ఒంటిగంటతో మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుని ఎన్నిక కార్యక్రమం పూర్తవుతుందని మండల ప్రజా పరిషత్ రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

లక్ష విరాళం అందించిన మాజీ జెడ్పిటిసి చౌదరి

- ఈఓ రెబ్బా వీరయ్య

మార్చి 26: మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి తూర్పు రాజ గోపురం నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన వారికి మద్దికేర మాజీ జెడ్పిటిసి పోతుల పురుషోత్తం చౌదరి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తూర్పు రాజ గోపురం నిర్మించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే అనుమతులు వచ్చాయని తెలిపారు. ఐతే ముందు భాగంలో కొందరు వ్యక్తుల నివాస గృహాలు ఉన్నాయని, వారితో గ్రామ పెద్దలతొ చర్చించి, నివాస గృహాలు ఖాళీ చేసేందుకు వారిని ఒప్పించి, ప్రత్యాన్మాయంగా కొంత సొమ్ము చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా పురుషోత్తం చౌదరి వారికి లక్ష రూపాయలు అందించాడని ఆయన తెలిపారు. తూర్పు రాజ గోపురం నిర్మాణం కోసం భక్తులు, దాతలు విరివిగా విరాళాలు అందివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కోమండూరి రంగనాథాచార్యులు, పాలకమండలి మాజీ అధ్యక్షులు బారిక ఆంజనేయులు, దస్తగిరి గౌడ్, పలువురు పాలకమండలి మాజీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మానవునికి ఆరోగ్యం

మార్చి 25: పత్తికొండ :- ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మానవునికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల ఇన్చార్జి మల్లికార్జున తెలిపారు. బుధవారం పత్తికొండ మండలం దేవనబండ యూనిట్ గ్రామాలైన నలకదొడ్డి, చిన్నాహల్తి గ్రామాలలోని రైతులతొ ప్రకృతి వ్యవసాయం పై సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై రైతులకు అవగాహన కల్పించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు తన పొలం లొ ఎకరా సాగు చేయాలని, పొదుపు మహిళా సంఘాల ద్వారా ఇంటి దగ్గర పెళ్లి తోటలు పెంచేవిధంగా రూపకల్పన చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తన అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. విత్తన గుళికల తయారి విధానం, వాటి ఉపయోగాలు రైతులకు వివరించారు. వాల్ పోస్టర్స్, ప్లే కార్డ్స్ తొ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంయంటి రంగాస్వామి, ఐసిఆర్పియస్ అదేప్ప, భులక్ష్మి, రీటా, మర్తమ్మ, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీపీ ఉప ఎన్నిక

- ఎన్నికల అధికారి అజయ్ కుమార్

మార్చి 25: తుగ్గలి :- తుగ్గలి మండలపరిషత్ అధ్యక్ష ఎన్నిక కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి హెచ్ఎన్ఎస్ ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 11.00 గంటల కు ఎంపీపీ ఉపఎన్నిక పై ఎంపీటీసీ ల తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలొ ఎంపీటీసీ సభ్యులు అందరూ కలిసి ఎంపీపీ ని ఎన్నుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

(తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత)

(కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కృషి)

ఆత్మకూరు , **మార్చి 25:** అఘాదంలో ఉన్న రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే సిఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి సూపర్ సిక్స్ హామీని నెరవేర్చుతాం.. ఆపద్దాలు చెప్పడంలో వైసీపీ నాయకులు గిన్నిస్ బుక్ రికార్డు సాధించారు.. వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి, ఎన్డీయే కూటమి పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి.. టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే టాప్ 20లో నిలిచాం.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యేబుడ్డా రాజశేఖర రెడ్డి ఆత్మకూరులో జరిగిన శ్రీశైలం నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ..

తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే.

అవకాశం-ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలి-పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్)

మార్చి 25: ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.

ఏపీలో సూపర్ సిక్స్ హామీ నిలబెట్టుకుంటున్న కూటమి సర్కార్

01నవంబర్ 2024న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా దీపం 2 పథకానికి శ్రీకారం చుట్టారు. దీపం -2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకం రూపొందించడం జరిగింది. దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

ప్రతి ఏడాది

ఏప్రిల్ - జూలై (01), ఆగష్టు నవంబర్ (01), డిసెంబర్ మార్చి (01) మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు

1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం 2) రైస్ కార్డ్, 3) ఆధార్ కార్డు 4). ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలి ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు....

జపాన్ - ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక భాగస్వామ్యం: పెట్టుబడులకు కొత్త అవకాశాలు

"జపాన్ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ కీలక గమ్యం"

'జపాన్ కనెక్ట్ విత్ ఆంధ్రప్రదేశ్' సెమినార్‌లో శ్రీసిటీ ఎండీ,

శ్రీసిటీ, **మార్చి 25:** భారతదేశంలోని జపాన్ రాయబారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి (ఈ.డి.బి), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్.ఐ.సి.సి.ఐ) సంయుక్తంగా, "పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంబంధాలు విద్య" అంశాలపై నిర్వహించిన సెమినార్ బుధవారం విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం జపాన్-ఆంధ్రప్రదేశ్ మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి వేదికగా నిలిచింది. ఈ సదస్సులో భారతదేశంలో జపాన్ రాయబారి ఓనో కెయిచీ, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి, పాల్గొన్నారు. ఎఫ్.ఐ.సి.సి.ఐ డిప్యూటీ సెక్రటరీ జనరల్ డా. గుణవీనా చద్దా సమన్వయం చేయగా, విశ్వ సముద్ర హెూల్డింగ్స్ మేనుఫ్యాక్చరింగ్ సి.ఈ.ఓ జితేంద్ర నిమ్మగడ్డ అతిథులకు స్వాగతం పలికారు. . జపాన్ రాయబారి ఓనో కెయిచీ, భారతదేశంతో జపాన్ వ్యాపార సంబంధాలను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. జపనీస్ పెట్టుబడులకు శ్రీసిటీ ప్రధాన వేదికగా మారిందని గుర్తు చేశారు. మంత్రి టి.జి. భరత్ పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని మరింతగా పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్-జపాన్ కనెక్ట్ విధానం ద్వారా జపనీస్ కంపెనీలను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యూహాలను మంత్రి భరత్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వాన్ని ప్రశంసించిన డా. రవీంద్ర సన్నారెడ్డి, జపాన్-భారత సంబంధాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న వ్యూహాత్మక నిర్ణయాలను, తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దక్షత గల నాయకత్వం, విదేశీ పెట్టుబడుల కోసం స్నేహపూర్వక వాతావరణం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక భౌగోళిక స్థానం, మొదలగు కారణాల వల్ల పెట్టుబడులకు రాష్ట్రం కీలక గమ్యంగా మారిందని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ ప్రస్తుతం భారతదేశంలో రెండో అతిపెద్ద జపనీస్ టౌన్‌షిప్ గా రూపుదిద్దుకున్నదని తెలియజేశారు. ప్రస్తుతం ముప్పై ఒక్క జపనీస్ కంపెనీలు శ్రీసిటీలో అధునాతన ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాయని వివరించారు. నైపుణ్య అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, స్థిరమైన పారిశ్రామికీకరణ వంటి అంశాల్లో శ్రీసిటీ ప్రధాన పాత్ర పోషిస్తోందని, తద్వారా స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. జపాన్-ఆంధ్రప్రదేశ్ మధ్య పెట్టుబడుల విస్తరణ, ప్రజల మధ్య సంబంధాల అభివృద్ధి, విద్య, మౌలిక సదుపాయాలు, సాంకేతికత రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషించే దిశగా కట్టుబడి ఉన్నట్లు వెల్లడిస్తూ ఈ సదస్సు ముగిసింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని జపాన్ వ్యాపార కేంద్రంగా మరింతగా ఎదుగుతుందని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు

సమిష్టిగా కేవీబి పురం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం...!!

బాధిత కుటుంబాలకు సీఎం

రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...!!

మృత్యువాత పడ్డ కుటుంబాలకు

ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ...!!

జనసేన, బిజెపి అధ్యక్షులకు అధికారులు

10 శాతం పనులు కచ్చితంగా కల్పించాలి...!!

ముఖ్యమంత్రి ఆదేశాన్ని ధిక్కరిస్తే

అధికారులపై చర్యలు తప్పదు...!!

సత్యవేడు నియోజకవర్గ ఉమ్మడి

టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

కెవిబిపురం**మార్చి 25:** తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నేతలు అందరూఐకమత్యంతో సమిష్టిగా కేవీబీ పురం మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కే వి బి పురం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఆదిమూలం రివ్యూ నిర్వహించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు అభివృద్ధి జరగాలంటే అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి శాఖ అధికారి ద్వారా ఏ ఏ పనులు జరుగుతున్నాయో సమీక్ష సమావేశంలో రివ్యూ నిర్వహించారు. ప్రజలకు సేవ చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని ఒక దశలో అధికారులపై సైతం ఆవేశం వెలగక్కారు. వేసవి కాలం కాబట్టి కె వి బి పురం మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సమీక్ష సమావేశానికి కొంతమంది అధికారులు ఆలస్యంగా రావడంతో ఎమ్మెల్యే ఆదిమూలం వారిని తీవ్రంగా మందలించారు. సమాచారం ఉండి కూడా ఆలస్యంగా వస్తున్నారంటే ఏమిటని ప్రశ్నించారు. ఒక శాసనసభ్యుడు సమీక్ష సమావేశానికి వస్తున్నారంటే అధికారులు ఆలస్యంగా రావడం ఏమిటి అని ఒక దశలో తీవ్రంగా ఆవేశపడ్డారు. ఇలా ఉంటే ప్రజలకు ఎలాంటి సేవ చేస్తున్నారో అర్థం అవుతుందని హెచ్చరించారు. ఏ శాఖ నుంచి కూడా ప్రజలు ఆ శాఖ అధికారులు పనిచేయడం లేదని సమాచారం వస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేయకపోవడంపై అధికారులపై తీవ్రస్థాయిలో ఆవేశ వెలగెక్కారు. దగ్గరుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో ఎమ్మెల్యే ఆదిమూలం ఏర్పాటు చేయించారు. ప్రతివారం కేవీబీ పురం మండలంలో పర్యటిస్తానని తెలిపారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణాలు ఆన్లైన్లో ఎక్కించాలని ఏఈ దినేష్ ను ఆదేశించారు. పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందించాలని పశువైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా వేసవి కాలంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా తగు చర్ల చేపట్టాలని ఆ శాఖ ఏ ఈఎమ్మెల్యే ఆదిమూలం ఆదేశించారు. వెలుగు ద్వారా మహిళా గ్రూపులకు విరివిగా ప్రభుత్వ ఆదేశానుసారం లోన్లు మంజూరు చేయాలని ఎక్కడ సమస్య రాకుండా అన్ని గ్రూపులకు ప్రభుత్వం అందించే గ్రూప్ లోన్లు అందించాలని ఏపీఎం చంద్రకళను ఎమ్మెల్యే ఆదిమూలం ఆదేశించారు. ఇప్పటివరకు వెలుగు కార్యాలయం ద్వారా మహిళా గ్రూపులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని వివరాలతో సహా ఎమ్మెల్యే ఆదిమూలంరాబట్టారు.ఉదయం 10 గంటలకు పిచ్చటూరు టీచర్స్ కాలనీకి చేరుకొని పది రోజుల క్రితం మరణించిన యువకుడు ఈశ్వర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి కేవీబి పురం ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విభేదాలు మాని, అభివృద్ధికి సహకరించాలని నేతలను, ప్రజా ప్రతినిధులను కోరారు. అలాగే మన చంద్రన్న ప్రభుత్వం అమలు చేయనున్న సొంత ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాల పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మాణం, కొత్త రేషన్ కార్డు, కొత్త ఫించను పంపిణీ పథకాలను కుల,మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు.తద్వారా ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తేవాలని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యే విధంగా స్థానిక నేతలు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దిశా, నిర్దేశం చేశారు. కే వి బి పురం బి ఎన్ కండ్రిగ మండలానికి చెందిన ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు చెక్కులను ఎమ్మెల్యే ఆదిమూలం బాధితులకు అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మల్లికార్జున రెడ్డి విజయ్ కుమార్ నాయుడు కేశవులు నాయుడు. జనసేన మండల కన్వీనర్ థామస్ బిజెపి మండల కన్వీనర్ బాబు యాదవ్ మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం సర్పంచులు బాలాజీ చంద్రబాబు. నేతలు చెంగారెడ్డి ప్రొఫెసర్ రమేష్ అయ్యప్ప అదేవిధంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వగతూరు లో పార్టీ నేత సురేష్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో .అనంతరం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి వగత్తూరు చేరుకొని ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ మాతృమూర్తి జయలక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అనంతరం సురేష్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రకటించారు

స్మార్ట్ మీటర్లు వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి.

(ఈనెల 28న విద్యుత్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయండి)

ఆత్మకూరు **మార్చి 25:** ఆత్మకూరు: స్మార్ట్ మీటర్లు వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని ఈ నెల 28వ తేదీన ఆత్మకూరు విద్యుత్ కార్యాలయం ముందర జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి సుధాకర్ లు కోరారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ ఎ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ బారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని ట్రూ డౌన్ పేరుతో మబ్బ పెట్టె ప్రచారం సరికాదని అన్నారు. ఏపీ ట్రాన్స్ కో 2014 నుంచి 2019 సంవత్సరాలకు సంబంధించి రూ ఒక వెయ్యి 50 కోట్లు ఆదాయ ఖర్చులో మిగులు వచ్చిందని ఆ మేరకు ట్రూడౌన్ ద్వారా వినియోగదారులకు భారం తగ్గిస్తున్నట్లు ప్రచారం చేయడం సరి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లను అదనంగా సర్దుబాటు చార్జీ భారాన్ని ప్రజలపై మోపి బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇది కాకుండా యూనిట్కు ప్రతినెల రూ,0.40 పైసలు చొప్పున సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు. నూతన విద్యుత్తు లైన్లో ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసిందన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు బిగించమని కరెంటు చార్జీలు పెంచమని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు గత ప్రభుత్వంపై సాకు చెప్పడం కరెక్ట్ కాదన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోందన్నారు. కావున పట్టణ ప్రజలు స్మార్ట్ మీటర్లు వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన విద్యుత్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు చందా వారి వెంకటేశ్వర్లు, నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు నియోజకవర్గంలో దళితులపై పోలీసులు కేసులు పెట్టకండి..!!

ఉమ్మడి పార్టీ నేతలారా దళితులపై కేసులు పెట్టించకండి...!!

నియోజకవర్గం లోని ఏడు మండలాలు ఉమ్మడి టిడిపిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్ష...!!

దళితులు సాగు చేసుకుంటున్న అటవీ భూముల్లో ఫారెస్ట్ అధికారులు వేధింపులు మానాలి....!!

ఉమ్మడి టిడిపి ప్రభుత్వంలో ఏడు మండలాల్లో ఉమ్మడి దళిత పార్టీ నేతలు స్వచ్ఛందంగా ఎదగాలి...!!

వారికి అన్ని విధాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తా.

మార్చి 25: కెవిబిపురం ఉమ్మడి టిడిపి ప్రభుత్వంలో సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దళితులపై కేసులు పోలీసులు పెట్టవద్దని, అదేవిధంగా ఉమ్మడి పార్టీ నేతలు సైతం దళితులపై కేసులు పెట్టించవద్దని సత్య వేడు నియోజకవర్గ ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. బుధవారం కే వి బి పురం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఛాంబర్ లో ఎమ్మెల్యే ఆదిమూలం ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉమ్మడి పార్టీ తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నేతలు (దళిత నేతలు) స్వచ్ఛందంగా ప్రభుత్వ కాంట్రాక్టు పనులు చేసుకోవాలని దానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. 7 మండలాల్లో దళితులు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటుంటే ఫారెస్ట్ అధికారులు దళిత రైతులపై కేసులు పెట్టడం మానుకోవాలని తెలిపారు. అదే విధంగా ఏడు మండలాల్లో ఉమ్మడి పార్టీ నేతలు ఐక్యమత్యంతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడానికి నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. నియోజకవర్గంలో గోకులం షెడ్లు అత్యధికంగా తెప్పించాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేయుటకు విద్యాశాఖ మంత్రి లోకేష్ తీవ్ర కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారులు సక్రమంగా పనిచేయకపోతే ఉపేక్షించేది లేదని ఒక ప్రశ్నకు సమాధానం గా ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. కే వి బి పురం మండలంలో విలేకరులకు ఇంటి స్థలాలు త్వరలో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు

తూకాలు లేకుండా బియ్యం డీలర్‌లకు బియ్యం పంపిణీ .

గతనెలలో 80 ప్యాకెట్లు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు ...

ఆలూరు **మార్చి 25:** ఆలూరు నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఆలూరు గోడౌన్ నందు నిల్వ చేస్తారు.అక్కడనుండి ఆయా గ్రామాల స్టోర్ డీలర్ లకు పంపిణీ చేయడానికి ఆలూరు గోడౌన్ నుండి తరలిస్తారు.నెల చివరి రోజున స్టోర్ డీలర్లు వారి వాహనాన్ని అక్కడికి తీసుకు వచ్చి వారికి తగిన కేటాయింపు బియ్యాన్ని గోడౌన్ అధికారులు వారి హమాలీలతో లోడ్ చేయిస్తారు.ఇక్కడే అసలైన మతల ఉంటుందని పలువురు డీలర్లు పేర్కొంటున్నారు.ఇదే విషయంపై బుధవారం రోజున విలేకరులు అక్కడికి వెళ్లి అక్కడ జరిగే రేషన్ పంపిణీ తీరును పరిశీలించగా అక్కడ వారు ఏ ఒక్క బియ్యపు మూటను తూకం వేయకుండా డీలర్లు తీసుకొచ్చిన వాహనాల్లోకి నేరుగా లోడ్ చేయడం కనిపించింది. దీనిపై విలేకరులు రేషన్ పంపిణీ చేయిస్తున్న ఆర్ఐ శివన్నను , కంప్యూటర్ ఆపరేటర్ చిన్నాను వివరణ అడగగా వారు లేదు మాకు సచ్చినట్లు మేము చేస్తాం.ఇక్కడ తూకాలు వేయం.ఇది ఎప్పటి నుండో ఇక్కడ ఇలాగే జరుగుతుంది ఇష్టమున్న డీలర్లు రేషన్ తీసుకెళ్లవచ్చని లేకపోతే తామేమి చేయలేము అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు.మాకు దీ

పట్టణ పరి శుభ్రతలో మరో ముందడుగు.

-మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్.

ధర్మవరం : ధర్మవరం పట్టణ పరిశుభ్రతలో ధర్మవరం మున్సిపాలిటీ మరో ముందడుగు వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పట్టణ పరిశుభ్రతకు చెత్త వేసుకునే బండ్లు ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. ఇందులో భాగంగానే ఇటీవల 40 పుష్కార్ట్ బండ్లను తెప్పించడం జరిగిందని, వాటిని 40 వార్డులకు పంపించడం జరిగిందన్నారు. ఇంకనూ 60 పుష్కార్ట్ బండ్లు వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా వీల్ బరస్ బండ్లు కూడా 100 వస్తున్నాయని తెలిపారు. దీని ద్వారా రోడ్డుపైన వేసిన చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేసే అవకాశం వస్తుందని తెలిపారు. అంతేకాకుండా పారిశుద్ధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఇటీవలే 47 మందికి పురుషులకు రెండు యూనిఫార్ములు మహిళలకు రెండు చీరలు తోపాటు సామాగ్రి పనిముట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పట్టణ పరిశుభ్రతకు పనిముట్లు కొరత తీరిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణ పరిశుభ్రతకు మునుముందు కూడా మరింత కృషి చేస్తామని తెలిపారు.

నీటి సమస్యను పరిష్కరించిన హరీష్....

బోర్ వేసి నీటి సదుపాయం కల్పించిన... మంత్రి.

-ధర్మవరం 28 వ వార్డు ఎల్ -4 లో నీటి సమస్య తీర్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్.

-భవిష్యత్తు దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు.

-ఎల్ -4 ప్రజలు హరీష్ కి కృతజ్ఞతలు.

ధర్మవరం: ధర్మవరం పట్టణం, 28 వ వార్డు ఎల్ -4 కాలనీలో రెండు నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ..... ప్రజలకు తాగునీటి కొరత ఉండకూడదని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతూ 28వ వార్డు ఎల్ -4 కాలనీ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేయబడిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమే, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తున్నాం, అని అన్నారు. ప్రాంత ప్రజలు వారి నీటి సమస్యను పరిష్కరించి బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న, ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ యాదవ్ కి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్ను శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించండి.

-కమిషనర్కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు.

-మున్సిపల్ కమిషనర్ కు సీపీఎం, సీఐటీయూ నాయకుల వినతి.

ధర్మవరం, : పట్టణంలోని పలు కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ హెచ్బాషా, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణలు మాట్లాడుతూ...పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం, మహాత్మాగాందీకాలనీ, రాజశేఖర్రెడ్డికాలనీ, ఎల్1.ఎల్2, ఎల్ -3,ఎల్4 కాలనీల్లో నీటి సమస్యతోపాటు విద్యుత్ సౌకర్యం, సీసీరోడ్లు తదతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఈ కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతోందని, అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన కాలనీల సమస్యలు అలాగే ఉన్నాయే కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడమే మానేశారు. రెండు రోజుల క్రితం త్రాగునీటి కోసం ఎల్ - 1 కాలనీ వాసులు రోడ్డు కెక్కి నిరసన చేసినప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. కాలనీ సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కమిషనర్ను కలసిన వారిలో సిఐటి మండల కోఆర్డినేటర్లు అయుబ్ ఖాన్, ఎల్ .ఆదినారాయణ, హైదర్ వలీ, బత్తల కదిరప్ప, హరి, వెంకటస్వామి, ఖాదర్ భాషా, రెడ్డప్పలు ఉన్నారు.

యువతకు లగ్జరీ కార్లపై మక్కువ..

వారానికి పది మేబ్యాక్ కార్ల విక్రయం

ఇంటర్నెట్ డెస్క్: శాలరీల్లో తగ్గుదల, ఉద్యోగాల్లో కోతలు, కానరాని ఇంక్రిమెంట్లు.. ఓవైపు దేశంలో ఇలాంటి వార్తలు తరచూ వినిపిస్తుంటే మరోవైపు ఇందుకు భిన్నమైన ఆర్థిక ముఖచిత్రం ఆవిష్కృతమవుతోంది. దేశంలో విలాసవంతమైన లగ్జరీ కార్లకు డిమాండ్లు అంతకంతకూ పెరుగుతూ మార్కెట్ వర్గాలను కూడా సర్ప్రైజ్ చేస్తున్నాయి. ఇందుకు తాజాగా ఉదాహరణగా మేబ్యాక్ కార్ల అమ్మకాలు నిలుస్తున్నాయి. మెర్సిడీజ్ బెంజ్ సంస్థకు మేబ్యాక్ బ్రాండ్ కార్లు అంటేనే లగర్జీకి పర్యాయపదం. ఈ కార్లను ఒకప్పుడు రాజవంశీయులు మాత్రమే కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం భారత్లో ఈ కారు ప్రారంభ ధర రూ.3 కోట్లు. అయినా కానీ కార్ లవర్స్ మాత్రం వెనక్కు తగ్గట్లేదు. గతేడాది సంస్థజజ వారానికి సగటు పది మేబ్యాక్ కార్ల చొప్పున అమ్మింది. తద్వారా అమ్మకాల్లో ఏకంగా 145 శాతం వృద్ధి నమోదు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2024లో మొత్తం 21,800 కార్లను విక్రయించగా భారత్లో 500 పైచిలుకు మేబ్యాక్ కార్లను జనాలు కొనుగోలు చేశారు. భవిష్యత్తులో కూడా ఈ డిమాండ్ కొనసాగుతుందని సంస్థ భావిస్తోంది. భారతీయ వినియోగదారుల వెతలు.. కస్టమర్కేర్లో ఫిర్యాదులకు 1500 కోట్ల గంటలు "మేబ్యాక్ కార్లకు భారత్లో 100 సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ బ్రాండ్ భారత్లో ఎలా వృద్ధి చెందుతోందో చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. గతేడాది కార్ల విక్రయాల విక్రయాలతో ప్రపంచంలో టాప్ కంపెనీల్లో ఒకటిగా నిలిచాము' అని సంస్థ గ్లోబల్ హెడ్ డేనియల్ లెస్కో అన్నారు. యువతే ఈ కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని డేనియల్ తెలిపారు. వీటిని సొంతం చేసుకుంటున్న వారి సగటు వయసు 38 ఏళ్లేనని అన్నారు. యువతలో తమ బ్రాండ్పై మక్కువ పెరుగుతోందని చెప్పారు. భారతీయులకు తమ కొనుగోలు చేసే వస్తువులపై మంచి అవగాహన ఉంటోందని కితాబునిచ్చారు.

గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్కు కేంద్రం స్వస్తి

భారత్లో అల్ట్రా లగ్జరీ కార్ల మార్కెట్లో మేబ్యాక్ కూడా ముందున్న విషయం తెలిసిందే. 2015 నుంచి పూణెలోని ఫ్యాక్టరీలో ఎస్580 మోడల్ కారును అసెంబుల్ చేసి విక్రయిస్తోంది. వచ్చే ఏడాది నుంచి భారత్లో ఎస్ఎల్680 మోడల్ విక్రయాలను కూడా ప్రారంభించనుంది.

వైసీపీ వర్గీయుల దాడిలో ధ్వంసంమైన బొలోరో

-వైసీపీ వర్గీయుల వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

-వైసీపీ వాహనంలో ఉన్న మారుణాదాయులు

-మాట్లాడుతున్న ఎస్పీ వి.రత్న

-ఎన్నికల కేంద్రంవద్ద పరిశీలిస్తున్న ఎస్పీరత్న

-వైసీపీ వర్గీయులను రామగిరి నుంచి పోలీసు వాహనంలో తరలిసు బిన్న దృశ్యం రామగిరిలో ఉద్రిక్తత

-ఎంపీపీ ఎన్నికకోసం విప్ జారీ కోసం వచ్చిన వైసీపీ వర్గీయులు

-టీడీపీ వర్గీయులతో ఘర్షణ

-ఇరువర్గీయుల వాహనాల ధ్వంసం

-రామగిరిలో 144 సెకన్.

-సంఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. ఎస్పీ. వి. రత్న...

రామగిరి :రామగిరిలో వైసిపి, టిడిపి వర్గుల మధ్య బుధవారం ఘర్షణ ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగిరి ఎంపీపీ మీనిగా నాగమ్మ అనారోగ్యంతో ఏడాది క్రితం మరణించారు. దీంతో రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక అనివారమైంది. మండలంలో ఎంపీపీ ఉప ఎన్నిక గురువారం జరుగనుంది. ఈ సందర్భంగా వర్గీయులు విప్ జారీ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో టిడిపి వర్ధిల్లు కూడా ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో ఇరువురు తారాస పడడంతో మాటల యుద్ధం జరిగింది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో టిడిపి వర్గుల వాహనాన్ని వైసీపీ వర్గీయులు అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో ఆగ్రహించిన టిడిపి వర్గీలు కూడా వైసిపి వాహనాలను ధ్వంసం చేశారు. విప్ జారీ చేసేందుకు వచ్చిన హరినాథ్ రెడ్డి, రాప్తాడు జడ్పిటిసి రామాంజనేయులు, లీగల్ సెల్ నాగిరెడ్డి ల పై దాడి చేశారు. వారు కూడా టిడిపి వర్గీలపై దాడి చేశారు. మారుణ ఆయుధాలతో మాపై దాడికి వచ్చారంటూ టిడిపి వర్గీయులు ఆరోపించారు. అయితే సంఘటన జరుగుతున్న సమయంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సీఐ శ్రీధర్, రామగిరి, ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ సిఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, ఎస్సై సుధాకర్ యాదవ్, కనగానపల్లి ,చెన్నై కొత్తపల్లి, ఎస్సైలు రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకొని ఘర్షణకు పాల్పడిన వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

వైసీపీ వర్గీయులు మాపై దాడి చేశారంటూ టిడిపి నాయకులు ఆందోళనకు దిగడంతో పోలీసులు వారికి నచ్చజెప్పి మీరు ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. వృద్ధంలో ఉన్న ఎస్పీ వి.రత్న రామగిరిలో జరిగిన దాడి గురించి తెలుసుకొని అక్కడి నుంచి రామగిరి కి చేరుకున్నారు. సంఘటనపై ఎస్పీ ఆరా తీశారు. ఎన్నిక నిర్వహణ సజావుగా సాగేలా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదులు తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపడతామని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులను ఎస్పీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎన్నికల బందోబస్తు, నిర్వహణపై సమీక్షించారు. పేరూరు-2 ఎంపీటీసీ భారతీ ని బలవంతంగా వైసిపి నాయకులు తీసుకు వెళ్లారంటూ వారి

బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తపల్లికి చెందిన గంగయ్య, గంగ రత్నములు ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. నేడే ఎంపీపీ ఎన్నిక:-గురువారం ఎంపీపీ ఉపఎన్నిక జరగనున్నది. బుధవారం వైసిపి, టిడిపి వర్గీలు ఘర్షణ దిగడంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రత్న స్వయంగా రామగిరిలో ఉండి బందోబస్తు పర్యవేక్షించారు. డీఎస్పీ హేమంత్ కుమార్ తోపాటు ఆరుగురు సిఐలు, 15 మంది ఎస్సైలు, 35 మంది ఏ ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, నూరు మంది కానిస్టేబుళ్లు, 40 మంది హోంగార్డులు, రెండు ప్లటున్స్ బలగాలను దించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ భూముల సంరక్షణ మా బాధ్యత.

-ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో అత్యవసర సమావేశం.

-గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు.

-ప్రభుత్వ భూములు ఆక్రమణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

-ఆర్డీవో మహేష్.

ధర్మవరం రూరల్ : డివిజన్ పరిధిలోని ప్రభుత్వము యొక్క భూములను సంరక్షించుటయే మా బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవలే డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో అత్యవసర సమావేశాన్ని కూడా నిర్వహించడం జరిగిందని, పలు రకాల విషయాలను డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ అధికారుల కు సమాచారాన్ని తెలియజేయడం జరిగిందని తెలిపారు. తొలుత గ్రామ టాస్క్ ఫోర్స్ కమిటీని, తదుపరి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని, డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్ట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కమిటీల వల్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయ్యాయా? లేదా ?అన్న విషయాలను వెంటనే తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఆక్రమణకు గురి అయితే చట్టం ప్రకారం ఆక్రమణదారులపై కఠిన చర్యలు గైకొని కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే డివిజన్ స్థాయిలో రీ సర్వే కూడా విజయవంతంగా నడుస్తోందని వారు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో అధికారులందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని, సమాంతరంగా అన్ని అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ టాస్క్ ఫోర్స్ బృందాలను మరింత ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందాల ఏర్పాటుతో ప్రభుత్వ భూములు మరింత సంరక్షణలో ఉంటూ భద్రత కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భూముల రక్షణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా సరే, ఏ సమయములోనైనా ఆక్రమణ జరిగింది అన్న విషయం తెలిస్తే యుద్ధ ప్రాతిపతకాన చర్యలు గైకొనబడతాయని తెలిపారు. కావున గ్రామ మండల ప్రజలు కూడా ప్రభుత్వ భూముల సంరక్షణపై భాగస్వాములు కావాలని, తద్వారా ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లయితే గ్రామ టాస్క్ఫోర్స్ మండల టాస్క్ ఫోర్స్, డివిజన్ టాస్క్ ఫోర్స్ కు వెంటనే సమాచారం అందించాలని వారు తెలిపారు.

పెట్రోల్... డీజిల్... బంకులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ.

-వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ పంపిణీ చేయాలి.

-వాటర్ బాటిల్, డ్రమ్ములలో పెట్రోల్ డీజిల్ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

-పెట్రోల్ బంకుల లో త్రాగునీరు, ఉచిత గాలి, టాయిలెట్స్ అందుబాటులో ఉండాలి.

-ఆర్డిఓ మహేష్, డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి.

ధర్మవరం రూరల్ : వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ పంపిణీ చేయాలని, వాటర్ బాటిల్, డ్రమ్ములలో డీజల్ పెట్రోల్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని ఆర్డిఓ మహేష్, డిఎస్ఓ వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని దుర్గమ్మ గుడి వెనుక భాగానగల భారత్ పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులు పలు రికార్డులను వారు పరిశీలించారు. రోజువారి వివరాలను రిజిస్టర్లో రాయడం లేదని, స్టాకు కు, విక్రయానికి, మిగిలిన దానికి సరిగ్గా రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని తెలిపారు. అదేవిధంగా త్రాగునీరు లేదు అని, వాహనదారులకు ఉచితంగా అందించే గాలి పంపు కూడా లేదని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం చూసి, మండిపడ్డారు. చట్టం ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో త్రాగునీరు, ఉచితంగా గాలి, టాయిలెట్లు ఉండాలని తెలిపారు. పెట్రోల్ బంక్ అపరిశుభ్రతంగా ఎందుకు ఉందని వారు ప్రశ్నించారు. అదేవిధంగా అగ్నిమాపక పరికరాలు అన్నీ కూడా ఒక మూలన పెట్టడం, పనిచేయని గాలి మిషన్ చూసి వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తదుపరి పెట్రోలు, డీజిల్ స్టాక్ ను స్వయంగా రికార్డులు ప్రకారము ఉన్నాయా లేదా పరిశీలించారు. మీటర్ రీడింగ్, ట్యాంక్ రీడింగ్ కూడా వారు పరిశీలించారు. పెట్రోలు డీజిల్ లో కల్తీ ఉందా లేదా అనే విషయమై ఫిల్టర్ పేపర్ ద్వారా పరిశీలించి, కల్తీ లేదని స్పష్టం చేశారు. పెట్రోలు, డీజిల్ కొలతను కూడా వారు పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా రాయాలని సూచించారు. అదేవిధంగా రోజువారి పెట్రోల్ వివరాలను కూడా రిజిస్టర్లో ఎందుకు రాయలేదని వారు ప్రశ్నించారు. మరోసారి తనిఖీకి వచ్చినప్పుడు రికార్డులు, తదితర విషయాలన్నీ కూడా స్పష్టంగా ఉండాలని లేనియెడల మీ పెట్రోల్ బంకు పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమాని లేకపోవడంతో, సిబ్బంది ద్వారానే అన్ని విషయాలు అడిగి తెలుసుకుని, కొన్నింటిని ప్రయోగాత్మకంగా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం డిఎస్ఓ, ఆర్డీవో మాట్లాడుతూ..... వాహనదారులు ఎవరు కూడా వాటర్ బాటిల్, ప్లాస్టిక్ చిన్న డ్రమ్ములలో వేసుకోరాదని, ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే బాదులు పెట్రోల్ బంక్ వారే అవుతారని తెలిపారు. పెట్రోల్ బంకును నియమ నిబంధనలు ప్రకారం నడుపుకోవాలని మరోసారి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సిఎస్డిటి సురేంద్రనాథ్, డిప్యూటీ ఎమ్మార్వో సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈసారి ఉద్యోగుల శాలరీ ఎంత పెరగనుందంటే..

8వ వేతన సంఘం(8)లో జీతాల పెంపు గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఈసారి ఉద్యోగుల జీతాలలో 19 శాతం పెరుగుదల ఉంటుందని గోల్డ్మన్ సాచ్స్ రిపోర్ట్ అంచనా వేసింది. ఇది ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఒక మంచి సాయంగా నిలిస్తుందని నివేదిక తెలిపింది. ఈ అంచనాలు నిజం అయితే ఉద్యోగులతో పాటు ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.

65 లక్షలకు పైగా

8వ వేతన సంఘం తాజా విశ్లేషణల ప్రకారం 2026 లేదా 2027లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతంలో రూ. 14,000 నుంచి రూ. 19,000 వరకు పెరుగుదల ఉన్నట్లు గోల్డ్మన్ సాచ్స్ అంచనా వేసింది. ఇది ప్రస్తుతం వారి సగటు నెలవారీ జీతం కంటే 14% నుంచి 19% మధ్య పెరుగుదల ఉంటుందని తెలిపింది. ఈ పెరుగుదలతో 50 లక్షల కంటే ఎక్కువ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 65 లక్షలకు పైగా పెన్షనర్లకు లాభం చేకూరనుంది.

8వ వేతన సంఘం గురించి

ప్రస్తుతం 8వ వేతన సంఘం బృందం ఏర్పడేందుకు 2025 ఏప్రిల్లో ప్రక్రియ మొదలవుతుంది. ఈ సంఘం 2026 లేదా 2027లో అమలుపై నిర్ణయం తీసుకోనుంది. 7వ వేతన సంఘం అమలు చేసినప్పుడు, జీతాలు, పెన్షన్ల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.02 లక్షల కోట్ల వ్యయాన్ని భరించింది. ఇప్పుడు 8వ వేతన సంఘం కోసం, మూడు విధాలుగా జీతాల పెంపు ఉంటుందని చర్చలు జరుగుతున్నాయి. కేంద్రం 8వ వేతన సంఘం కోసం రూ. 1.75 లక్షల కోట్లు కేటాయిస్తే, సగటు జీతం నెలకు రూ. 14,600 పెరుగుతుంది. రూ. 2 లక్షల కోట్లు కేటాయిస్తే, సగటు జీతం నెలకు రూ. 16,700 పెరుగుతుంది. రూ. 2.25 లక్షల కోట్లు కేటాయిస్తే, సగటు జీతం నెలకు రూ. 18,800 పెరుగుతుంది. ఈ పెరుగుదల మొత్తం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను ప్రభావితం చేస్తుంది. జీతాలతోపాటు పెన్షన్ కూడా పెరుగుతుంది. 7వ వేతన సంఘం ప్రకారం 2.57 ఫిట్మెంట్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల్లో 157% పెరుగుదలకు దారితీసింది. దీని ప్రకారం ప్రస్తుతం రూ. 18,000 ఉన్న కనీస జీతం, రూ. 46,260కి పెరుగుతుందని, అలాగే, పెన్షన్ కూడా రూ. 9,000 నుంచి రూ. 23,130కి చేరుతుందని నివేదికలు చెబుతున్నాయి. మరింతగా 8వ వేతన సంఘం కోసం 2.86 ఫిట్మెంట్ డిమాండ్ ఉన్నప్పటికీ, పలువురు ఆర్థికవేత్తలు ఇది సాధ్యపదని అంటున్నారు. ఫిట్మెంట్ కారకాన్ని 1.92గా తీసుకుంటే, కనీస జీతం రూ. 18,000 నుంచి రూ. 34,560కి పెరుగుతుంది, అంటే 92% పెరుగుదల ఉంటుంది. అయితే వీటిపై త్వరలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు.

ఎంపీడీవోల పై చట్టపర మైన చర్యలు తీసుకోవాలి

డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప

గార్లదిన్నె : గార్లదిన్నె మండల కేంద్రంలో బండారు కుళ్లాయప్ప విలేకరులతో మాట్లడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ఎస్సీ జనాభా 40 శాతం ఉన్న గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకానికి ఎంపికైన గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి గ్రామానికి 10 లక్షలు గ్రాంటు ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా నిధులు కేటాయించింది ఈ పథకం కింద రెండవ విడతలో అనంతపురం డివిజన్ లో నార్పల మండలం సిద్ధిరాచర్ల ,గార్లదిన్నె మండలం బుదేడు, పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామాలు ఎంపికయ్యాయి, ఆయా మండల ఎంపీడీవోలు ఎస్సీ సంక్షేమ ద్వారా వచ్చిన నిధులు మార్చి నెలాఖరు లోపల ఖర్చు చేయకుండా ఎస్సీ కాలనీల పట్ల నిర్లక్ష్యం వహించి నిధులు వెనక్కి పోయేలా చేసిన ఎంపీడీవోలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

తరిమెల సులోచనమ్మ మృతి

సింగనమల : మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ తరిమెల కోనారెడ్డి సతీమణి తరిమెల సులోచనమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది.ఈరోజు అనగా బుధవారం సాయంకాలం 5గంటలకు ఆమె భౌతికాయం తరిమెల గ్రామానికి తరలించనున్నారు. రేపు ఉదయం అనగా గురువారం ఉదయం 10 గంటలకు దహన సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు .

29 అమావాస్యరోజున గ్రహణం లేదు)

30 వ తేదీ ఆదివారమున ఉగాది పండుగ ఆచరించాలి

పులివెందుల : ఈ నెల 29 శనివారం రోమైన సూర్యగ్రహణం ఏర్పడదని , చరవాణి యూట్యూబ్ లలో అనవసరంగా శాస్త్ర విరుద్ధంగా అమావాస్య రోజు గ్రహణం ఉందని అనవస రంగా ప్రజలను ఇబ్బంది పెరుతున్నారని ఈ విషయాన్ని ఎవ్వరూ పరిగణలోకి తీసుపోరాదని, మనభారతదేశంలోనే కాక ఎక్కడ రేపు అమావాస్యకు గ్రహణం లేదని, మరియూ ఈనెల 3ంవతదీన ఉగాది పండుగ యధాతథం విధిగా ఆచరించు కోవాలని, ఉదయాన్నే పాడ్యమి తిథి ఉన్నందున ఉదయం 6గంఎ? మంటి. 12 గంలోపు . ఉగాది పండుగ ఆచరణకు యొగ్యమని మరియూ సాయంత్రం పంచాంగ శ్రవణాధి కార్యక్రమములకూ శుభప్రదమని రాబోయే సంవత్సరం విశ్వావసు నామం విశ్వమంతా శుభప్రదంగా ఉంటుందని, ఆదివారం రవి ఆధిపత్యంతో ఈ సంవత్సరం రావడం శుభ్రప్రదమని పంచాగ విశ్లేషకులు, పురోహితులు, రామ్ కుమార్ శర్మ ప్రజలకు తెలియజేశారు

మసీద్ పై వెళ్లిన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలి

రంజాన్ పండుగ సమయంలో విద్యుత్ తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి

పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలోని చెన్నా రెడ్డి కాలనీలో ఉన్న మసీద్ భవనం పై అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు వెళ్లాయి అని ఈ విషయాన్ని మసీద్ ముస్లిం పెద్దలు మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ దృష్టి కి తీసుకెళ్ళగా బుధవారం ఉదయం వారు మసీద్ ను సందర్శించి అక్కడ పరిస్థితిని పరిశీలించడం జరిగింది. రాబోయే రంజాన్ పండుగను పురస్కరించుకుని చేతికి అందే ఎత్తులో అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్తు తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి అని తక్షణమే విద్యుత్ తీగలను మసీద్ పైన తొలగించాలని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి తెలియచేశారు.

పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం

తొండూరు (: కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో డిఎస్పి మురళి నాయక్ సూచనలతో ప్రజలతో మమేకమై, నేరుగా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే గొప్ప కార్యక్రమం పల్లెనిద్ర అని పులివెందుల రూరల్ సీఐ రమణ మరియు తొండూరు మండలం ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు వారితో మమేకమయ్యారు, రాత్రి అక్కడే బస చేసి వారి సమస్యలను పులివెందల రూరల్ సీఐ రమణ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం, ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉంటాం మీకోసమే ప్రజా సర్వెంట్లుగా పనిచేస్తున్నాం, అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడితే కఠిన చర్యలు తప్పవు,పల్లెలు బాగుంటేనే, పట్టణాలు బాగుంటాయి, ఏ సమస్య లేకుండా ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు జీవించాలన్నదే ఆకాంక్ష, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, అనవసరమైన గొడవలకు దూరంగా ఉంటూ, ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించే మార్గాన్ని అన్వేషిస్తూ, ప్రశాంతమైన వాతావరణంలో, జీవించాలని సీఐ ఎన్వి రమణ, ప్రజలకు సూచించారు, ఏదైనా అవసరం వచ్చిన పోలీసులు మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, పోలీసులు సహాయం తీసుకోవాలని , తద్వారా మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా ఉన్నారు. ఈ కార్యక్రమంలో తొండూరు ఎస్ఐ పెద్ద ఓబన్న, సిబ్బంది పాల్గొన్నారు

జేఎన్టీయూ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

పులివెందుల : పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు కడప జిల్లా పోలీస్ కళా జాగృతి బృందం వారిచే కడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ కళా జాగృతి బృందం వారిచే "సే నో టు డ్రగ్స్ సేవ్ యువర్ లైఫ్" అంటూ మత్తు పదార్థాలపై నాటిక,పాటల రూపంలో అవగాహనను కల్పించారు.మత్తు పదార్థాలకు బానిసంటే మరణమే, బానిసైన వ్యక్తి మాత్రమే కాక వారి కుటుంబం తద్వారా దేశం కూడా ఇబ్బంది పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పోలీస్ కళా జాగృతి బృందం సుబ్రహ్మణ్యం,నరసింహులు, ఊహమ్ కుమార్, మీసక్ బాబు, శ్రీరామ్ ,మధు ,సుశీల, కరుణాకర్ వారి ఆటపాట నాటికలతో విద్యార్థులను అల్లరిస్తూ మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను చాలా చక్కగా సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి, విష్ణువర్ధన్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ అంటే మరణం ఆ బారిన పడకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆదేశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్లూరు శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలను డ్రగ్స్ భూతాన్ని తరిమి కొడతాం,డ్రగ్స్ రహిత సమాజం సమాజ సంక్షేమం దిశగా పయనిద్దామని పిలుపు నిచ్చారు. వీరితో పాటు పులివెందుల పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ నారాయణ గారు, గంగాధర్ ,శ్రీనివాసులు, రామాంజనేయులు ,నర్మదా, కాంతమ్మ గారు పాల్గొని వారి విలువైన సమాచారాన్ని విద్యార్థులకు సవివరంగా అందించారు. యువతను రక్షిద్దాం వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుదాం విద్యార్థులచే మత్తు పదార్థాలు జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబయ్య,ఎస్.జె.సరిత,అధ్యాపక,అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు

పెద్ద కుడాల గ్రామంలోరిచ్ కిడ్ సినిమా షూటింగ్

లింగాల (కదిలించే వార్త) మార్చి 26 : లింగాల మండలం పెదకూడాల గ్రామంలో రిచ్ కిడ్ సినిమా షూటింగ్ జరుగుతుండడంతో గ్రామంలో ప్రజలు సినిమా షూటింగ్ చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి (బుల్ రెడ్డి) ఈ రిచ్ కిడ్ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. డైరెక్టర్ షఫీ ఆధ్వర్యంలో ఈ సినిమా చిత్రీకరిస్తా ఉన్నారు. బుధవారం ఈ సినిమాలోని సన్నివేశంలో భాగంగా బుల్ రెడ్డి ఎద్దుతో ఫైట్ సీన్ రియల్ గా చేయడంతో ఎద్దు అతని తలతో కుమ్మడంతో అతనికి గాయాలయ్యాయి అయినా కూడా సినిమా మీద ఉన్న ఇంట్రెస్ట్ తో గాయాలను లెక్కచేయకుండా ఆ ఎద్దును వచపరచుకొని దాన్ని ముక్కుతాడును పట్టుకొని సక్సెస్ ఫుల్లుగా రియల్ గా నటించాడు. ఈ సన్నివేశాన్ని చూసి అక్కడ ఉన్న ప్రజలు అయ్యో పాపం సినిమా అంటే ఇంత కష్టం ఉంటుందని ఆశ్చర్యానికి గురయ్యారు.

సమిష్టిగా కేవీబి పురం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే ఆదిమూలం

బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కేవీబీ పురం : ఐకమత్యంతో సమిష్టిగా కేవీబీ పురం మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు, నాగలాపురం మండలాలలో పర్యటించారు. ఉదయం 10 గంటలకు పిచ్చటూరు టీచర్స్ కాలనీకి చేరుకొని పది రోజుల క్రితం మరణించిన యువకుడు ఈశ్వర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి కేవీబి పురం ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విభేదాలు మాని, అభివృద్ధికి సహకరించాలని నేతలను, ప్రజా ప్రతినిధులను కోరారు. అలాగే మన చంద్రన్న ప్రభుత్వం అమలు చేయనున్న సొంత ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాల పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మాణం, కొత్త రేషన్ కార్డు, కొత్త ఫించను పంపిణీ పథకాలను కుల,మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తేవాలని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యే విధంగా స్థానిక నేతలు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి వగత్తూరు చేరుకొని ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ మాతృమూర్తి జయలక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అనంతరం సురేష్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జపాన్ - ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక భాగస్వామ్యం : పెట్టుబడులకు కొత్త అవకాశాలు

"జపాన్ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ కీలక గమ్యం"

జపాన్ కనెక్ట్ విత్ ఆంధ్రప్రదేశ్' సెమినార్‌లో శ్రీసిటీ ఎండీ,

శ్రీసిటీ :భారతదేశంలోని జపాన్ రాయబారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి (ఈ.డి.బి), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్.ఐ.సి.సి.ఐ) సంయుక్తంగా, "పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంబంధాలు విద్య" అంశాలపై నిర్వహించిన సెమినార్ బుధవారం విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం జపాన్–ఆంధ్రప్రదేశ్ మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి వేదికగా నిలిచింది. ఈ సదస్సులో భారతదేశంలో జపాన్ రాయబారి ఓనో కెయిచీ, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు %డ% వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి, పాల్గొన్నారు. ఎఫ్.ఐ.సి.సి.ఐ డిప్యూటీ సెక్రటరీ జనరల్ డా. గుణవీనా చద్దా సమన్వయం చేయగా, విశ్వ సముద్ర హోల్డింగ్స్ మేనుఫ్యాక్చరింగ్ సి.ఈ.ఓ జితేంద్ర నిమ్మగడ్డ అతిథులకు స్వాగతం పలికారు. . జపాన్ రాయబారి ఓనో కెయిచీ, భారతదేశంతో జపాన్ వ్యాపార సంబంధాలను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. జపనీస్ పెట్టుబడులకు శ్రీసిటీ ప్రధాన వేదికగా మారిందని గుర్తు చేశారు. మంత్రి టి.జి. భరత్ పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని మరింతగా పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్–జపాన్ కనెక్ట్ విధానం ద్వారా జపనీస్ కంపెనీలను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యూహాలను మంత్రి భరత్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వాన్ని ప్రశంసించిన డా. రవీంద్ర సన్నారెడ్డి, జపాన్–భారత సంబంధాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న వ్యూహాత్మక నిర్ణయాలను, తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దక్షత గల నాయకత్వం, విదేశీ పెట్టుబడుల కోసం స్నేహపూర్వక వాతావరణం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక భౌగోళిక స్థానం, మొదలగు కారణాల వల్ల పెట్టుబడులకు రాష్ట్రం కీలక గమ్యంగా మారిందని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ ప్రస్తుతం భారతదేశంలో రెండో అతిపెద్ద జపనీస్ టౌన్‌షిప్ గా రూపుదిద్దుకున్నదని తెలియజేశారు. ప్రస్తుతం ముప్పై ఒక్క జపనీస్ కంపెనీలు శ్రీసిటీలో అధునాతన ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాయని వివరించారు. నైపుణ్య అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, స్థిరమైన పారిశ్రామికీకరణ వంటి అంశాల్లో శ్రీసిటీ ప్రధాన పాత్ర పోషిస్తోందని, తద్వారా స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. జపాన్–ఆంధ్రప్రదేశ్ మధ్య పెట్టుబడుల విస్తరణ, ప్రజల మధ్య సంబంధాల అభివృద్ధి, విద్య, మౌలిక సదుపాయాలు, సాంకేతికత రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషించే దిశగా కట్టుబడి ఉన్నట్లు వెల్లడిస్తూ ఈ సదస్సు ముగిసింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని జపాన్ వ్యాపార కేంద్రంగా మరింతగా ఎదుగుతుందని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఫోటోలు:

1: వేదికపై ప్రముఖులు– (ఎడమ నుంచి కుడి) డా. గుణవీనా చద్దా, జితేంద్ర నిమ్మగడ్డ, మంత్రి టి.జి. భరత్, జపాన్ రాయబారి ఓనో కెయిచీ, డా. రవీంద్ర సన్నారెడ్డి 2: సదస్సులో మాట్లాడుతున్న డా. రవీంద్ర సన్నారెడ్డి 3: సదస్సులో మాట్లాడుతున్న ఓనో కెయిచీ 4: సదస్సులో ప్రసంగిస్తున్న టి.జి. భరత్

పోలీసులకు అండగా నిలబడతాం అనంతపురం దళిత సంఘాలు

పోలీసుల కాలరు పట్టుకున్నటువంటి పెద్దమనిషిపై విధులకు ఆటంకం కలిగించిన కేసు నమోదు చేయాలి

దళిత సీఐ కరుణాకర్ ను అవమానపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కాలర్ పట్టుకున్నటువంటి పెద్దమనిషిపై కేసులు ఎక్కడ నమోదు చేస్తారో అని ముందే జాగ్రత్త పడి ధర్నా చేశారు చట్టాన్నితప్పుదారి పట్టించిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి

బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో పోలీసులకే రక్షణ కరువైనది

బుక్కరాయసముద్రం : సిఐ కరుణాకర్ గారు బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో విధులకు హాజరైనప్పుడు నుండి అనునిత్యం సిఐ అవమాన పరుస్తున్న ఒకటి రెండు సామాజిక వర్గానికి చెందిన కొంతమంది నాయకులుగా చలామణి అవుతున్న వారిపైకేసులు నమోదు చేయాలి అనంతపురం దళిత సంఘాల డిమాండ్

దళిత ఉద్యోగుల జోలికి వస్తే తాట తీస్తాం

పోలీసు అధికారుల కాలరు పట్టుకుని దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేసిన పెద్దమనిషి ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ధర్నా చేపించిన మరికొందరు నాయకులు సింగనమల ఎస్సీనియోజకవర్గమైనప్పటికీ పెత్తనం అంత మాదే ఉండాలని కొంతమంది దుర్మార్గపు ఆలోచన కలిగినటువంటి వారు దళిత ప్రజా ప్రతినిధి పై దళిత అధికారులపై అనునిత్యం కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. నిన్నటి రోజున, 25 న ధర్నా చేసిన వారందరూ కూడా, అక్రమ ఇసుక, అక్రమ మట్టి తరలిస్తూ భూ కబ్జాలు, ప్రజలను ప్రేరేపించే గ్యాంబ్లింగ్ మటక ఆడిస్తూ జీవనాధారం చేసుకున్నారు ప్రస్తుతం ఉన్నటువంటి సీఐ కరుణాకర్ గారు వారు చేస్తున్నటువంటి దందాలకు సహకరించలేదని ధర్నా చేసి ప్రజలను జిల్లా అధికారులను ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు మీరు ఎన్ని ధర్నాలు చేసినా కూడా దళిత ప్రజా ప్రతినిధి గాని ప్రభుత్వ అధికారులు కానీ మీరు చేసే దందాలకు ఎవరు సహకరించరు అనే విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి ధర్నా చేసిన వారిలో కొంతమంది రౌడీషీటర్లు కూడా

పాల్గొన్నారు. అనే విషయం జిల్లా పోలీస్ అధికారులు కూడా పరిశీలించవలసిందిగా కోరుకుంటున్నాం బుక్కరాయసముద్రంలో డ్యూటీలు చేసి బదిలీ అయిన ఏ పోలీస్ అధికారిని అడిగినా కూడా ఈ ధర్నా చేసిన వారు ఎలాంటి వారు ఎంతటి దుర్మార్గానికి పాల్పడతారు ఇట్లే చెప్పేస్తారు దళిత ప్రజా ప్రతినిధి గెలిచినప్పుడు నుండి ఏదో రకంగా దళిత ప్రజా ప్రతినిధి పై విషం చిమ్ముతూ అనునిత్యం ఆధిపత్తి పోరుకోసమై పార్టీలోనే ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తూ పబ్బం కడుక్కుంటున్న నాయకుడు కూడా వీరే రెండు నెలల కిందట కురవ కులానికి చెందిన ఒక మహిళను కూడా చూడకుండా ఆగ స్థలానికి కబ్జా చేసి ఆ మహిళపైనే దాడి చేయడం కూడా జరిగినది

మీరు ఎంతటి దుర్మార్గులు వీటిని బట్టి తెలుస్తోంది బుక్కరాయసముద్రం మండలానికి అధికారులు రావాలంటే భయపడుతున్నటువంటి పరిస్థితి తలపిస్తున్నారు దళిత ప్రజా ప్రతినిధి పై దళిత ఉద్యోగులపై ఇప్పటికైనా మీరు వంకర బుద్ధి మానుకోకపోతే దళిత సంఘాలన్నీ కలిపి మీకు తగిన బుద్ధి చెబుతామని విషయం కూడా మీరు గమనించుకోవాలి వీలైతే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మీరు చేసిన దందాలు అక్రమాలు కూడా వెలుగులోకి తీసి పార్టీ కార్యాలయానికి పంపాల్సి వస్తది ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకొని ఖబర్దార్ అని హెచ్చరిస్త ఇదే మొదటిసారి కావాలి ఇదే లాస్ట్ సారి కావాలని చెప్పి మీకు హెచ్చరిస్తున్నాం అనంతపురం దళిత సంఘాలు.

అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

పార్టీ కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు

ఈనెలఖరులోగా కేఎస్ఎస్ లో ప్రతి ఒక్కరు నమోదు కావాలన్న సునీత

రాప్తాడు : ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని... అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తే కాస్తైనా వీటికి పరిష్కారం లభిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అలాగే కార్యకర్తలు తీసుకొచ్చిన సమస్యలు కూడా విన్నారు. ఆ తర్వాత టిడిపి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. వారు చెప్పిన అన్ని అంశాలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించే వారమని.దానిని బుధవారంకు మార్చినట్లు తెలిపారు. వారంలోగా ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినా. భూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే వీటిని మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్నదమ్ములు, పాస్ బుక్కులు, సరిహద్దు వివాదాలు వంటివి ఎక్కువగా ఉన్నాయని వీటిని గ్రామాల్లో పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా దీనికి కొంత పరిష్కారం లభిస్తుందని. మంత్రి కూడా వెంటనే కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూమి తక్కువగా ఉండి..పాస్ బుక్కులు ఎక్కువగా ఉన్న సమస్యలు కూడా ఉన్నాయని.. ఇలాంటి చోట రెవెన్యూ అధికారులు రిసర్వేలు చేసి తగిన పరిష్కారం చూపాలన్నారు. గత ప్రభుత్వంలో కక్ష కట్టి రేషన్ కార్డులు తొలగించిందని.. వీటిని త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కొంతమంది అన్ని అవయవాలు

రైతుల ఇండ్లకు వెళ్లి ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .

శింగనమల (: శింగనమల నియోజకవర్గం: యల్లనూరు మండలంలోని శింగవరం, ఎస్.కొత్తపల్లి, గుడ్డుమర్రి, తిమ్మంపల్లి, కొడవండ్లపల్లి, బుక్కాపురం, కూచువారిపల్లి గ్రామాలలో ఈదురు గాలులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్క జొన్న పంట పొలాలను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భరోసా ఇచ్చారు. అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా పంట నష్టం జరిగిన ప్రతి రైతు పొలాన్ని అంచనా వేసి తుది నివేదికను వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని అలాగే గ్రామాలలో విద్యుత్ సమస్యలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కార్యకర్త అధినేత అనే కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల : యల్లనూరు మండలంలోని కూచివారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు ఆదేశాల మేరకు కార్యకర్త అధినేత అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నిర్వహించి ప్రజలు,కార్యకర్తల నుండి నేరుగా సమస్యలు విని తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ పండుకు సంబంధించిన దాదాపు 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసాం రానున్న రోజుల్లో ఇంకొన్ని చెక్కులు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. అలాగే అధికారులు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే కొన్ని పల్లెల్లో స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకం కలిగించేలా చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి , అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అంతేగాని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ముఖ్యంగా మండలంలో నీటి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వేసవి సమయంలో నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అయినదని పేర్కొన్నారు. అందులో భాగంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసామని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేయడం జరుగుతుంది. 2024 ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహాన్నీ, ఇప్పుడు కూడా మన కూటమి ప్రభుత్వానికి అందించి, పల్లెల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందెందుకు అందరూ ఐక్యమత్యంగా ముందుకు రావాలని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గా అభివృద్ధే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ ...

కనేకల్ : కనేకల్ మండలంలో జామియా మసీద్ వద్ద పాత పోలీస్ స్టేషన్ మసీద్ వద్ద విందులో భారీ స్థాయిలో మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు ఈ విందుకు పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల శ్రీనివాసులు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు అనేది చాలా పవిత్రమైనది పవిత్ర రంజాన్ మాసంలో సోదర భావాన్ని పెంపొందించేందుకు అందరూ భాగస్వాములువ్వాలని నేడు నేను ముస్లిం సోదరులతో సోదరులతో కలిసి విందుకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ముస్లిం సోదరులు అందరూ పాల్గొన్నారు

కల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు దారిని పరిశీలించిన తహసిల్దార్ ఈరమ్మ

గార్లదిన్నె : గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలకు చేరుకోవాలంటే దారి చాలా ఇబ్బందికరంగా ఉన్నదంటూ పలువురు విద్యార్థులు గ్రామీణ ప్రజలు బాధపడుతుండటం పలు సామాజిక మాధ్యమాలలో చూస్తూ ఉన్నాము అయితే పాఠశాలకు సరైన దారి లేకపోవడంతో గతంలో రైల్వే స్థలం గుండా పాఠశాలకు సులువుగా చేరుకునే విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రస్తుతం రైల్వే ఉన్నతాధికారులు వారి స్థలాన్ని మొత్తం ఇనుప కంచెలతో. రైల్వే స్థలాన్ని మొత్తం వారి హద్దులు ఏర్పరచుకోవడంతో పాఠశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉన్నదంటూ పలు పోస్టులు సామాజిక మధ్యమ లో వైరల్ కావడంతో తాసిల్దార్ ఈరమ్మ స్పందించి ఎంఈఓ1 తారా చంద్ర నాయక్ తో కలిసి పాఠశాలకు వెళ్లేటువంటి దారిని పరిశీలించడం జరిగింది పాఠశాల వేసవికాలం సెలవులు అనంతరం పునరు ప్రారంభంఅయ్యే సమయానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిని ఏర్పాటు చేసే విధంగా తన చర్యలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మరియు విఆర్వో గ్రామీణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బీసీ లకు ఆధరణ పనిముట్లు ఇచ్చి బానిసలుగా మార్చవద్దు !

పరిశ్రమలలో భాగస్వామ్యం కల్పించి పారిశ్రామిక వేత్తలుగా మార్చండి.

పారిశ్రామిక వాడలలో 50%శాతం బలహీన వర్గాలకు కేటాయించాలి.

ముఖ్యమంత్రి కి, డా. పోతుల నాగరాజు డిమాండ్.

అనంతపురం : రాష్ట్రంలో 56%శాతం ఉన్న బలహీన వర్గాల జనాభాకు ఆదరణ పేరుతో పనిముట్లు, పెన్షన్ పేరుతోను, ఇలా అనేక రకాల ఉచిత పథకాలు, ఎలాంటి పురోగతి లేని కార్యక్రమాలకు బలహీన వర్గాల బతుకులను ఎలాంటి ఎదుగుదల లేకుండా కేవలం మీరు అధికారం లోకి రావడానికి మాత్రమే ఇలాంటి మభ్యపెట్టే పథకాలు వద్దు. మీకు నిజంగా బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమము పైన చిత్త శుద్ధి ఉంటే బలహీన వర్గాల బిడ్డ లకు నాణ్యమైన ఉచిత విద్యను, మెరుగైన వైద్యంను, చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు, ఉద్యోగ నైపుణ్యం కోసం ఉచిత శిక్షణ. ఉపాధి కోసం ఏర్పాటు చేసుకొనే చిన్న, మధ్య పరిశ్రమలకు బ్యాంకుల నుంచి ఎలాంటి గ్యారెంటీ లేని రుణాలు ఇప్పించండి. పారిశ్రామిక వాడలలో బలహీన వర్గాలకు 50%శాతం భూములను కేటాయించి పరిశ్రమలు నేలకొల్పా డానికి %దీజ% లకు అవకాశం ఇవ్వండి. రాజకీయ లలో బలహీన వర్గాలను భాగస్వామ్యం చేయడానికి 45%శాతం చట్టసభలలో రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం తో %+ూ% ను విడుదల చేయించి ప్రయత్నం చేయండి. అంతే కానీ కొన్ని వేల సంవత్సరాలనుండి కుల వృత్తి నే దైవం గా భావించి ఆత్మగౌరవం తో జీవిస్తూ జీవనం గడుపుతున్న బలహీన వర్గాలను అవమాన పరిచే విధంగా పనిముట్లను ప్రభుత్వం పంపీని చెయడం మంచిది కాదు. ఇది ఒక వ్యాపారం అవుతుంది. అందుకే ఆ నిర్ణయం పట్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు ముఖ్యమంత్రి కి ఈ ఆధరణ పనిముట్ల పంపిణీ పైన నిర్ణయం మార్చు కోవాలని లను బానిసలుగా కాకుండా యజమానులుగా మార్చ లని డిమాండ్ చేస్తున్నాము.

ముస్లింలు అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నారు

వారికి అందించాల్సిన సాయం ఎంతో ఉంది

అందుకే 20ఏళ్లుగా రంజాన్ కు చీరలు పంపిణీ చేస్తున్నాను

చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్

జగన్ మైనార్టీలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారు

లోటు బడ్జెట్ లో ఉన్నా ముస్లింల కోసం పథకాలు అమలు చేస్తున్నాం

అనంతపురం అర్బన్, : సమాజంలో ముస్లింలు అన్ని వర్గాల కంటే పేదరికంలో మగ్గుతున్నారని.. వారికి ప్రభుత్వాలు మాత్రమే కాకుండా ఇంకా ఎక్కువ సాయం అందించాల్సిన అవసరం ఉందని గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాలక్రిష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఆయన ఈ ఏడాది కూడా పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. గత 20ఏళ్లుగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గౌస్ మోద్దీన్ కు ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా సాయినగర్ 3వ క్రాస్ లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారి సమక్షంలోనే మహిళలకు గౌస్ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జకాత్ ద్వారా తాము సంపాదించిన దాంట్లో పేదలకు కొంత సాయం చేయాలని.. అందుకే ఈ కార్యక్రమాన్ని 20ఏళ్లు చేస్తున్నట్టు వివరించారు. 5వందల మందికి చీరలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముస్లింలలో పేదలు చాలా మంది ఉన్నారని..మిగిలిన వర్గాల కంటే వారు వెనుకబడి ఉన్నారన్నారు. అందుకే రంజాన్ పండుగ రోజు ప్రతి మహిళ కొత్త దుస్తులు ధరించాలన్న ఉద్దేశ్యంతోనే చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వీరి సంక్షేమం కోసం 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం పార్టీ అనేక పథకాలు తీసుకొచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ జగన్ రెడ్డి మాత్రం గత ఐదేళ్లుగా మైనార్టీలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారన్నారు. మైనార్టీలు ఐదేళ్ల పాటు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నా..ముఖ్యమంత్రి చంద్రబాబు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇమాజ్, మౌజీన్లకు పెండింగ్ లో వేతనాలను 42కోట్ల వరకు విడుదల చేశారన్నారు. బడ్జెట్ లో కూడా రూ.5230కోట్ల వరకు కేటాయించారన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడంతో పాటు రుణాలు కూడా మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. మరో నాలుగేళ్ల కాలంలో ఇంకా ఎక్కువగా మైనార్టీలకు సాయం అందుతుందన్నారు. మైనార్టీలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలక్రిష్ణలకు గౌస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ ప్రకాష్, బాబా ఫక్రుద్దీన్, రఫీ, గోపాల్, లక్ష్మీనారాయణ, మహేష్ నందమూరి అభిమానులు బుల్లె రామకృష్ణ, హరీష్ రెడ్డి, జాఫర్, సుధాకర్, బాబు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుంది

ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి నాయకులు

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అర్బన్ టిడిపి కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం

ప్రజా సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న నాయకులు

అనంతపురం అర్బన్, : ప్రజా సమస్యల పరిష్కారంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. ఇందులో ముఖ్యంగా దోబీఘాట్ ల నిర్మాణం, రాజీవ్ కాలనీలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, కమలా నగర్ లో గుంతల రోడ్లు, జనశక్తి నగర్ లో మురుగునీటి సమస్య, 1, 2వ రోడ్లలో ద్వారకా మహిళల కోసం కమిటీ హాల్, రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబు నగర్ లో డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలు అర్జీలు ఇచ్చారు. అలాగే 21వ డివిజన్ లో టిడ్కో ఇళ్ల సమస్య గురించి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం ఆగిపోయిందని.. దీని వలన లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఇళ్లు పూర్తి చేసి ఇవ్వాలని అర్జీ ఇచ్చారు. వెంటనే వీటిని అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పరిషత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ద్వారా అధికారులు వద్దకు తీసుకెళ్తామని.. కచ్చితంగా ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుందర్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టీడీపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి మహిళా చరిత, మైనార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిడిపి నాయకులు కృష్ణం రఘు, మాజీ ఎంపీపీలు ఇస్మాయిల్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే వెంకటేష్ టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ టిడిపి నాయకులు ముస్తక్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

అనంతపురం అర్బన్, : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలోని 18వ వార్డులో గుల్జార్ పేట్ నందు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 18 వార్డు టిడిపి నాయకులు ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. కీర్తిశేషులు రాళ్లపల్లి సులోచన గారి జ్ఞాపకార్థం నిరుపేద ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సుందర్, శ్రీధర్, మైనార్టీ నాయకులు ఫిరోజ్ అహ్మద్,12 వార్డ్ కార్పొరేటర్ జన బలం బాబా హాజరయ్యి రంజాన్ తోఫా ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో నమాజులను నిర్వహించడం, అలాగే జకాత్ ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పేదవారు కూడా పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా అందజేశామన్నారు. అలాగే గుల్జర్ పెట్ వాసి ప్రమాదవశాస్తూ మరణించిన కుటుంబానికి దగ్గుపాటి బ్రదర్స్ జగన్నాథ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆటోహెర్బ్ దాదు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోడ్డు శివాలయంలో ఉగాది, శ్రీరామ నవమి ఉత్సవాలు

ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన టీడీపీ నాయకులు

ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపు

అనంతపురం అర్బన్, : అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయంలో ఉగాది, శ్రీరామ నవమి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ బుధవారం ఘనంగా జరిగింది. అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టీడీపీ నాయకుడు సుందర్ తో పాటు ఆలయ అర్చకులు కిషోర్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు. గంగారామ్, సుందర్ ఆలయ సిబ్బందితో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీరామ నవమి ఉత్సవాలు ఏప్రిల్ 6 నుంచి 15వరకు జరుగుతాయన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com